దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



జన్మదిన శుభాకాంక్షలు
గత 43 ఏళ్లు తన పాత్రికేయ జీవితంలో సమాజ శ్రేయస్సుకు,జర్నలిస్ట్ నేతగా వారి సంక్షేమం కోసం తన వంతు విశేష సేవలందిస్తూ వస్తున్న
శ్రీ నిమ్మరాజు చలపతిరావు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
- కుటుంబ సభ్యులు మరియు మిత్ర బృందం

సంపుటి : 23 | సంచిక : 76 | ది.26-5-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.3/-





# ఆరో దశ పోలింగ్ ప్రశాంతం



- ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్ల ఎన్నికలు
- 58 స్థానాలకు 889 మంది అభ్యర్థుల పోటీ
- మొత్తం 11.13 కోట్ల మంది ఓటర్లు
- ఒడిశాలోని 42 స్థానాలకూ పోలింగ్
- పలు చోట్ల ఈవీఎంల మొరాయింపు
- అదనపు సమయం కేటాయించిన ఈసీ

లోక్ సభ ఎన్నికలు దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇప్పటి వరకూ 5 విడతల్లో లోక్ సభ ఎన్నికలు జరుగగా.. శనివారం ఆరో దశ పోలింగ్ కూడా ప్రశాంతంగా ముగిసింది.. ఈరోజు ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం వరకూ కొనసాగనుంది. ఈ దశలో మొత్తం 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 58 లోక్ సభ స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. హర్యానా 10, బీహార్ 8, జమ్ము కశ్మీర్ 1, ఝార్ఖండ్ , ఢిల్లీ 7. ఉత్తరప్రదేశ్ 14, ఒడిశా 6, పశ్చిమ బెంగాల్లో 8 స్థానాలు ఆరో విడత ఎన్నికల పోలింగ్ లో ఉన్నాయి.

-విజయవాడ, మే 25 (వార్తాప్రభ) :















### 58 స్థానాలు.. 11.13 కోట్ల మంది ఓటర్లు..

58 నియోజకవర్గాల్లో 889 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. 5.84 కోట్ల మంది పురుష ఓటర్లు, 5.29 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే 5,120 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 11.13 కోట్ల మంది ఓటర్లు ఆరోదశ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్నాయి.. అలాగే ఈ దశలో ఒడిశాలో లోక్‌సభ ఎన్నికలతో పాటు.. 42 అసెంబ్లీ స్థానాలకు కూడా పోలింగ్ జరుగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో ఓటర్లు ఓటు హక్కుతో తమ నాయకుడిని ఎన్నుకునేందుకు 7 గంటల నుంచే పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరారు.

### లక్షా 14 వేల పోలింగ్ కేంద్రాలు..

ఆరోదశ ఎన్నికల కోసం ఎలక్షన్ కమిషన్ లక్ష 14 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకుంది. ఆయా పోలింగ్ బూత్ ల వద్దకు 11.4 లక్షల మంది అధికారులను పంపింది. పోలింగ్ నేపథ్యంలో... ఢిల్లీ, ఫరీదాబాద్, గురుగ్రామ్ సహా అన్ని పోలింగ్ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు మూతప డ్డాయి.

**పోటీలో ఉన్న ప్రముఖులు..** ఆరోదశ ఎన్నికల్లో పోటీ చేస్తున్నవారిలో మనోహర్ లాల్ ఖట్టర్ (బీజేపీ): కర్నాల్, హర్యానా, బాన్సూరి స్వరాజ్ (బీజేపీ): న్యూఢిల్లీ, మనోజ్ తివారీ (బీజేపీ) కన్హయ్య కుమార్ (కాంగ్రెస్): ఈశాన్య ఢిల్లీ, మేనకా గాంధీ (బీజేపీ): సుల్తాన్పూర్, ఉత్తరప్ర దేశ్, దినేష్ లాల్ యాదవ్ (బీజేపీ), ధర్మేంద్ర యాదవ్ (ఎస్పీ): అజంగఢ్, ఉత్తరప్రదేశ్, సంబిత్ పాత్ర (బీజేపీ)బీ పూరి, ఒడిశా: నవీన్ జిందాల్ (బీజేపీ): కురుక్షేత్ర, హర్యానా : రాజ్ బబ్బర్ (కాంగ్రెస్) రావ్, ఇంద్రజిత్ సింగ్ (బీజేపీ): గుర్గావ్, హర్యానా: అభిజిత్ గంగోపాధ్యాయ (బీజేపీ) : తమ్లుక్ సీటు, పశ్చిమ బెంగాల్ ఉన్నారు. దేశంలో మొత్తం 543 లోక్ సభ స్థానాలుం డగా.. ఆరోదశతో 486 సీట్లకు పోలింగ్ పూర్తవుతుంది. ఢిల్లీ 7 లోక్ సభ స్థానాలు ఉండగా.. అన్ని స్థానాల్లోనూ ప్రధాన పోటీ బీజేపీ -ఆప్ ల మధ్య జరుగుతుంది. ఏడుకు ఏడు సీట్లు కైవసం చేసుకుంటామని అటు కేజీవాల్, ఇటు మోదీ ధీమాతో ఉన్నారు..

**మొరాయించిన ఈవీఎంలు..** ఆరో దశ లోక్సభ ఎన్నికల్లో రాజధాని ఢిల్లీ నుంచి పశ్చిమ బెంగాల్, జమ్ముకశ్మీర్ లోని అనంతానాగారాజౌరీ, ఒడిశా లోని పూరీ సీటుకు సంబంధించిన అన్ని స్థానాల్లో ఓటింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయించాయి. ఢిల్లీలోనిచాందినీ చౌక్ లోని ఢిల్లీ గేట్ లో కూడా ఈవీఎం పనిచేయకపో వడంపై సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈవీఎంలు పనిచేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రజలు క్యూలో నిలబడి ఓటు వేశారు.

**ఒడిశాలో నూ..** ఒడిశాలోని పూరీ లోక్సభ స్థానంలో పలు పోలింగ్ కేంద్రాల లో ఈవీఎంలు పని చేయడం లేదని అక్కడి బీజేపీ అభ్యర్థి సంచిత పాత్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. యంత్రం పనిచేయకపోవడంతో చాలా మంది ఓటు వేయకుం డానే వెనుదిరిగారని, పోలింగ్ సమయం పొడిగించాలని కోరారు. దీనికి స్పందించిన అధికారులు పోలింగ్ సమయాన్ని ఇక్కడ ఓ గంట పొడిగించారు.

**జమ్ముకశ్మీర్ లో సేమ్ సీన్..** మరోవైపు, జమ్మూ కశ్మీర్ లోని అనంత్నాగా జౌరీ స్థానానికి చెందిన పీడీపీ అభ్యర్థి మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ, చాలా చోట్ల యంత్రాలు ట్యాంపరింగ్ అవుతున్నాయని, యంత్రాలు పనిచేయడం లేదని ఆరోపించారు. అంతే కాకుండా మెహబూబా ముఫ్తీ పోలింగ్ కేంద్ర వద్ద ధర్నాకు దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆమెను అక్కడి నుంచి తరలించారు. పోలింగ్ నిలిచిన చోట అదనపు సమయం ఇస్తామని ఎన్నిక అధికారులు చెప్పారు.

**ఢిల్లీలో మందకొడిగా పోలింగ్..** రాజధాని ఢిల్లీలో

- 8లో

## వారికి నన్నుతిట్టడమే పని - ప్రధాని మోదీ



**బీహార్,మే 25 (వార్తాప్రభ) :** ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు దేశం కోసం నిరంతరం పని చేసే మోదీకి, పని లేని ఇండియా కూటమికి మధ్య జరుగుతున్నాయని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఇవాళ బిహార్‌లోని పాటలీపుత్రలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడారు. భారత్‌ను అన్ని రంగాల్లో బలోపేతం చేయడమే తమ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. ఇండియా కూటమి రాత్రి పగలు మోదీని దుర్భాషలాడడంలో బిజీగా ఉందని ఆరోపించారు. '2024 ఎన్నికల్లో ఒకవైపు 24 గంటలు కష్టపడుతున్న మోడీ, మరోవైపు అబద్ధాలు చెప్పే ఇండియా కూటమి ఉంది. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడంలో మోదీబిజీగా ఉన్నారు. కానీ మోడీని దుర్భాషలాడంలో ఇండియా కూటమి నేతలు బిజీగా ఉన్నారు' అని వ్యాఖ్యానించారు. రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) పైనా మోదీ విమర్శలు గుప్పించారు. ఎల్ఈడీ బల్బుల కాలంలో బిహార్‌లో లాంతరు కూడా ఉండేదని తెలిపారు. లాంతర్ ఒక ఇంటిని మాత్రమే వెలిగిస్తుందని, కానీ బిహార్ మొత్తం ప్రస్తుతం చీకట్లోనే ఉందని ఆరోపించారు. లాంతరు వల్లే ఈ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రపంచం ముందు తన అభిప్రాయాలను బలంగా అందించగల ప్రధాని భారతదేశానికి అవసరమని నొక్కి చెప్పారు. ఇండియా కూటమి 24 గంటలు అబద్దాలు ప్రచారం చేస్తోందన్నారు. వారు అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులను చూడాల్సి వస్తుందని ఆరోపించారు.

## రైతుకి పొలంలో దొరికిన విలువైన వజ్రం..

**కర్నూలు,మే 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాకు చెందిన ఓ రైతుకు పొలంలో విలువైన వజ్రం దొరికింది. ఇటీవల కురిసిన వర్షాలకు వజ్రం బయట పడింది. పొలం పనులు చేస్తుండగా కంటపడిన వజ్రాన్ని రైతు భద్రంగా ఇంటికి తీసుకెళ్లాడు. విషయం తెలిసి వ్యాపారులు ఆయన ఇంటి ముందు క్యూ కట్టారు. ఆ వజ్రాన్ని సొంతం చేసుకోవడానికి వ్యాపారులు పోటీ పడడంతో వేలం నిర్వహించారు. ఇందులో పెరవల్లికి చెందిన ఓ వ్యాపారస్థుడు రూ.5 లక్షల నగదు, 2 తులాల బంగారం ఇచ్చి ఆ రైతు నుంచి వజ్రాన్ని సొంతం చేసుకున్నాడు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక.. కోదండరాం, వామపక్షాల నేతలతో సీఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్,మే 25 (వార్తాప్రభ) :** తీన్మార్ మల్లన్న: నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీలు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతుగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం నేత ఎస్ వీరయ్య ఈ భేటీలో పాల్గొన్నారు. చివరి రోజు ప్రచార సరళిపై ఈ భేటీలో చర్చించినట్టు సమాచారం. సమావేశం ముగిసిన తర్వాత వీరు మీడియాతో మాట్లాడారు.



**తీన్మార్ మల్లన్న గెలవాలి: కూనమనేని** "నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి. ఇవాల్టితో ప్రచార ప్రక్రియ పూర్తవుతోంది. ప్రజాస్వామ్యం బ్రతకాలంటే తీన్మార్ మల్లన్న గెలవాలి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించేందుకు సీపీఐ నాయకులు కృషి చేయాలని పిలుపునిస్తున్నాం. తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి. పొత్తులో భాగంగా సీపీఐగా కాంగ్రెస్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామ"ని కూనమనేని సాంబశివరావు అన్నారు.

**మార్పు కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి: కోదండరాం** "బీజేపీ, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచాం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మా మద్దతు కాంగ్రెస్‌కు ఉంటుందని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్పు కోసం అందరం కలిసి కాంగ్రెస్‌ను గెలిపించాలి. ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతున్నాం. ప్రజా సంక్షేమం వర్ధిల్లాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని జనసమితి కార్యకర్తలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాన"ని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు మద్దతు సీపీఎం మద్దతు: వీరయ్య** "ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఎం కూడా కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతోంది. విద్యాధికులు లోతుగా ఆలోచించాలి. ప్రస్తుత సామాజిక, రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకుని ఓటు వేయండి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాల"ని సీపీఎం నేత ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు.

# సైక్లోన్ ఎఫెక్ట్: ఏపీలో దంచికొడుతోన్న వాన !

**అమరావతి,మే 25 (వార్తాప్రభ) :** మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో.. ఎపిలోని పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. మరికొన్ని చోట్ల కుండపోత దంచికొడుతుంది. మరికొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో మోస్తరు వర్షం కురుస్తోంది.

**తీవ్ర తుఫానుగా రేమాల్ ...** వాయుగుండం నేడు తీవ్ర తుఫానుగా మారనుందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో మరిన్ని వర్షాలు కురుస్తాయని ఐఎండి హెచ్చరికలు జారీ చేస్తుంది. రేమాల్ తుఫానుగా నామకరణం చేసిన దీని ప్రభావం ఎపి పై ఎక్కువగా ఉండే అవకాశాలు లేకపోవడం ఊరట. తీవ్ర తుఫానుగా మారబోతున్న రేమాల్ రేపు అర్ధరాత్రి ఒడిశాలోని ఖేపుపరా, సాగర్ ద్వీపం మధ్యలో తీరం దాటే అవకాశం ఉందని ఐఎండి ప్రకటించింది. దీని ప్రభావం తమిళనాడు, ఒడిశాలపైనే అధికంగా ఉండొచ్చని అధికారులు తెలిపారు. ఎపి పై అంతగా ప్రభావం ఉండకపోవచ్చన్నారు. అయితే మోస్తరు వర్షాలు మాత్రం కొనసాగుతాయని తెలిపారు.

**అల్లకల్లోలంగా సముద్రం..** వాయుగుండం ప్రభావంతో కోస్తా జిల్లాల్లో పలు చోట్ల సముద్రం అల్లకల్లోలంగా మారింది. దీంతో మత్స్యకారుల్ని వేటకు వెళ్లద్దని స్థానిక అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నేడు, రేపు కోస్తాలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కూడా హెచ్చరికలు చేస్తోంది. నిన్నటి నుంచి కర్నూలు, కాకినాడ, అనకాపల్లి, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసినట్లు అధికారులు ప్రకటించారు. అనంతపురం జిల్లాతో పాటు విజయవాడలోనూ గాలి వాన బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా ఈదులు గాలులతో కూడిన వాన పడింది. దీంతో పొలాల్లో నీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనంతపురం జిల్లా



ఉరవకొండ, విడపకల్లు మండలాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. బూదగవి చెరువుకు భారీగా వరద నీరు చేరింది. విడపకల్లు మండలంలో వర్షం దెబ్బకు 19 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పొలికి -పెంచులపాటు, గోవిందవాడ-పాల్తూరు గ్రామాల మధ్య వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది. విజయవాడలో భారీ వర్షం కురిసింది. గన్నవరం ప్రాంతాల్లో అయితే ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో గౌడపేట, వీఎస్‌పురంతో పాటు పలు కాలనీలు నీట మునిగాయి. పలు చోట్ల ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్రమత్తమైన మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లోని నీటిని మోటర్ల ద్వారా తొలగిస్తున్నారు. కాకినాడ నగరంలో భారీ వర్షం కురిసింది. దాదాపు మూడు గంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. తీర ప్రాంత నగరం కావడంతో వాయుగుండం ప్రభావం ఇక్కడ ఎక్కువగా కనిపిస్తోంది. మిగతా తీర ప్రాంతాల్లోనూ వర్షం కురుస్తోంది.

# విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యం ప్రతిబింబించేలా క్యాంపస్ ప్లేస్ మెంట్ లు

- సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి
- రాష్ట్రంలోని పాలిటెక్నిక్ లలో ఘనంగా జాబ్ ఎచీవర్స్ డే
- ఉపాధితో పాటు ఉన్నత చదువలు కూడా సుసాధ్యమే
- 2023-24 విద్యా సంవత్సరంలో 12,000 మందికి ఉపాధి
- జాబ్ మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సిలబస్ మార్పులు



**విజయవాడ, మే 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యంపై పరిశ్రమల విశ్వాసాన్ని ప్రతిబింబించేలా క్యాంపస్ ప్లేస్ మెంట్ లు ఉన్నాయని సాంకతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించటమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సాంకేతిక పాలిటెక్నక్ లలో శనివారం జాబ్ ఎచీవర్స్ డే ను నిర్వహించారు. విజయవాడ పాలిటెక్నిక్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నాగరాణి మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారిలో 12,000 మంది విద్యార్ధులు వివిధ ప్రముఖ సంస్థలలో క్యాంపస్ ప్లేస్ మెంట్లు సాధించారన్నారు. పాలిటెక్నిక్ విద్యార్ధులు అంది వచ్చిన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు పూర్తి చేయవచ్చని, అందుకు అయా సంస్థలే అవకాశాలు కల్పిస్తున్నాయని వివరించారు. సాంకేతిక విద్యా శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి విభాగం ఈ విషయంలో మెరుగైన పనితీరును ప్రదర్శించిందన్నారు. వివిధ సంస్థలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళిక అమలు చేసామన్నారు. టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, థాట్‌వర్క్స్, మెఘా ఇంజనీరింగ్, జిఇ ఏరోస్పేస్, మోస్ చిప్, సుజ్లాన్, అమరరాజా, ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్, ఎఫ్‌ట్రానిక్స్, మేధా సర్వో, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, షాపూర్జీ పల్లంజీ, అల్ఫాజ్ లఫల్స్కి, ట్రావల్‌కి, ట్రావల్ ప్రాజెక్ట్, రాయల్ ఎన్‌ఫీల్డ్, వీల్స్ ఇండియా, స్మార్ట్‌డివి టెక్నాలజీస్, నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, హెచ్‌ఎల్ మాండో ఆనంద్ ఇండియా వంటి ప్రధాన సంస్థలలో ఉపాధి చూపామని నాగరాణి స్పష్టంచేసారు. క్యాంపస్ ప్లేస్ మెంట్ ల ద్వారా నియామకమైన విద్యార్థుల జీత భత్యాలు కూడా గణనీయంగా ఉన్నాయని, అనేక మంది విద్యార్థులు 8 లక్షల వార్షిక వేతనం ఆఫర్‌లను అందుకున్నారని, సగటు జీతం ప్యాకేజీ కూడా 3 లక్షలు ఉందని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు అద్భుతమైన ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడానికి సాంకతిక విద్యా శాఖ కట్టుబడి ఉందన్నారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్ డిమాండ్‌లను తీర్చేలా వారిని సన్నద్ధం చేస్తున్నామని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంకతిక విద్యా శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎంఎవి రామ కృష్ణ, లోకేష్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ వెంకట్రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయసారధి, కళాశాల టిపిఓ డాక్టర్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాకినాడ ఆంధ్రా పాలిటెక్నక్ లో జరిగిన కార్యక్రమంలో సాంకతిక విద్యా, శిక్షణా మండలి కార్యదర్శి రమణబాబు పాల్గొన్నారు.

# విజయవాడలో ఎడతెరిపిలేని వర్షం.. జలమయమైన రహదారులు



**విజయవాడ,మే 25 (వార్తాప్రభ) :** విజయవాడలో పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. దీంతో రహదారులు జలమయమై.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బెంజి సర్కిల్, మొఘల్రాజపురం, ఏలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోకి వరద చేరింది. మరోవైపు అనంతపురం జిల్లా ఉరవకొండ, విడపనకల్లు మండల్లాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. బూదగవి చెరువు అలుగు పారుతోంది. విడపనకల్లు మండలంలో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు కులాయి. దీంతో 19 గ్రామాలకు రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పెంచులపాడు-పొలికి, పాల్తూరు-గోవిందవాడ గ్రామాల మధ్య వాహన రాకపోకలు నిలిచిపోయాయి. పొలాల్లో నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి.

## వార్తాప్రభ - పంచాంగం



**రాహుకాలం** - 17:07 నుండి 18:45 వరకు

**యమగండం** - 12:13 నుండి 13:51 వరకు

**అమృత ఘడియలు** - 05:30, మే 27 నుండి, 07:04, మే 27 వరకు

**దుర్ముహూర్తం** - 16:44 నుండి 17:36 వరకు

**తిథి** - తదియ 18:07 వరకు

**నక్షత్రం** - మూల 10:35 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఏ రాశివారికి అనుకూల ఫలితాలున్నాయి...ఏ రాశులవారికి ప్రతికూల ఫలితాలున్నాయో ఇక్కడ తెలుసుకోండి...

**మేషం :-** ప్రైవేటు సంస్థల వారికి, రిప్రజెంటివ్‌లకు పనిభారం వల్ల ఆరోగ్యంలో చికాకులు ఎదుర్కోక తప్పదు. భాగస్వామిక వ్యాపారాలు, స్థిరాస్తి వ్యవహారాల్లో మెళకువ వహించండి. పీచు, ఫోమ్, లెదర్, చిన్నతరహా పరిశ్రమల వారికి పురోభివృద్ధి. స్త్రీలు తమ ఆధిక్యతను చాటుకునే యత్నాలలో ఇబ్బందులెదుర్కోక తప్పదు.

**వృషభం :-** దైవ సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళకువ అవసరం. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఉమ్మడి వ్యాపారాలు, లీజు, ఏజెన్సీలకు సంబంధించిన విషయాల్లో మెళకువ వహించండి. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి.

**మిథునం :-** మిర్చి, నూనె, ఆవాలు, చింతపండు, వెల్లుల్లి వ్యాపారులకు, స్టాకిస్టులకు వేధింపులు అధికమవుతాయి. నిరుద్యోగులు ఏ చిన్న అవకాశం లభించిన సద్వినియోగం చేసుకోవటం మంచిది. బ్యాంకింగ్, ఫైనాన్సు రంగాల వారికి ఒత్తిడి, త్రిప్పట తప్పవు. మీ కళత్ర వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది.

**కర్కాటకం :-** ఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్, కంప్యూటర్, ఇన్వర్టర్, ఏసీ మెకానికల్ రంగాల వారికి పురోభివృద్ధి. మీ హోదాకు, అభిరుచులకు తగిన వ్యక్తులతో సంబంధ బాంధవ్యాలు బలపడతాయి. రవాణా రంగంలోని వారికి చికాకు తప్పదు. స్త్రీలకు పనివారితో చికాకులు తప్పవు. సామూహిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం :-** రుణం తీర్చటానికై చేయుయత్నాలు వాయిదా పడతాయి. ప్రేమికుల మధ్య అపోహలు, అపార్థాలు తొలగిపోయి ప్రేమానుబంధాలు బలపడతాయి. కుటుంబీకులతో కలసి ఆలయాలను సందర్శిస్తారు. మీ ఏమరుపాటుతనం, నిర్లక్ష్యం వల్ల విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం కలదు జాగ్రత్త వహించండి.

**కన్య :-** గృహంలో మార్పులు, చేర్పులకై చేయుయత్నాలలో ఆటంకాలు తప్పవు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి ఒత్తిడి తప్పదు. మీ అవసరాలకు కావలసిన ధనం సర్దుబాటుకాగలదు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి, త్రిప్పట తప్పవు. బంధువర్గాల నుండి ఆసక్తికరమైన సమాచారం అందుకుంటారు.

**తుల :-** మీ అవసరాలకు కావలసిన ధనం సర్దుబాటు కాగలదు. బంధువుల రాక, అనుకోని ఖర్చుల వల్ల స్వల్ప ఇబ్బందులు తప్పవు. సొంతంగా వ్యాపారం చేయాలనే మీ ఆలోచన కొంతకాలం వాయిదా వేయటం క్షేమదాయకం. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తి అంతగా ఉండదు.

**వృశ్చికం :-** హోటల్, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్, కంప్యూటర్, రంగాల వారికి సదావకాశాలు లభిస్తాయి. చిన్నతరహా, వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్లు అంతగా అనుకూలించవు. స్త్రీల అసంతృప్తి ధోరణి వల్ల కుటుంబంలో ప్రశాంతత కరువవుతుంది.

**ధనస్సు :-** ఆర్థిక విషయాలలో ఒక అడుగు ముందుకు వేస్తారు. సినిమా రంగాలలో వారికి చికాకులు తప్పవు. ప్రైవేటు సంస్థలలోని వారు మార్పులకై చేయు యత్నాలలో సఫలీకృతులవుతారు. వస్త్ర, బంగారం, వెండి, రత్న వ్యాపారులకు పనివారలతో చికాకులు తప్పవు. క్రయ విక్రయ రంగాలపట్ల ఏకాగ్రత వహిస్తారు.

**మకరం :-** ఇతరులను గురించి అనాలోచితంగా చేసిన వ్యాఖ్యల వల్ల ఇబ్బందులెదుర్కోక తప్పదు. ఉద్యోగస్తులకు తోటివారి ద్వారా ఆసక్తికరమైన వార్తలు అందుతాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాలు మీకు అనుకూలిస్తాయి. హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు సంతృప్తికరంగా ఉంటుంది.

**కుంభం :-** ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులు తరుచు సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యంలో మెళకువ అవసరం. రావలసిన ధనంలో కొంత భాగా వసూలు కాగలదు. స్త్రీలకు బంధువులు, చుట్టుపక్కల వారితో సత్సంబంధాలు నెలకొంటాయి. గృహ మరమ్మతులుచేపడతారు.

**మీనం :-** బ్యాంకు వ్యవహారాలలో జాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారికి సామాన్యం. వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఏజెంట్లకు, రిప్రజెంటేటివ్‌లకు ఒత్తిడి పెరుగుతుంది. వృత్తుల వారికి, చిరు వ్యాపారులకు లాభదాయకం.

# ఆరోగ్యశ్రీ సేవలు ఆగలేదు..

● తెలుగుదేశం, బీజేపీ తప్పుడు ప్రచారంపై మల్లాది విష్ణు ఫైర్



**విజయవాడ,మే 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎక్కడా ఆరోగ్యశ్రీ సేవలు ఆగలేదని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. కానీ తెలుగుదేశం, బీజేపీ పనిగట్టుకుని చేస్తున్న విష ప్రచారంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం శనివారం ఓ ప్రకటనను విడుదల చేసింది. పేదల సంపూర్ణ ఆరోగ్యం కోసం దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన తెలుగుదేశానికి మాట్లాడే నైతిక ఎక్కడిదని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగుతున్నాయని.. ఎక్కడా అంతరాయం లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అయినా సేవలు నిలిచిపోయాయంటూ అబద్ధాలు వండివారుస్తూ.. పేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నిప్పులు చెరిగారు. ధైర్యముంటే ఆరోగ్యశ్రీ సేవలపై పచ్చ నేతలు బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. తెలుగుదేశం హయాంలో కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు మాత్రమే ఆరోగ్యశ్రీ వర్తించేది.. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలతో పాటు రూ. 5 లక్షల లోపు ఆదాయం ఉన్న మధ్య తరగతి కుటుంబాలకు కూడా ఆరోగ్యశ్రీ సేవలు అందించడం జరుగుతోంది. మొత్తంగా రాష్ట్రంలో 1.42 కోట్లకు పైగా కుటుంబాలకు ప్రస్తుతం ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. దీనిని తెలుగుదేశం నేతలు కాదనగలరా..? అని ప్రశ్నించారు. టి.డి.పి. హయాంలో కేవలం 1,059 మాత్రమే ఉన్న ప్రొసీజర్లను.. ఈ ప్రభుత్వం వచ్చాక 3,257 కి పెంచడం జరిగిందన్నారు. అప్పటివరకు కేవలం 919 ఆస్పత్రులకు మాత్రమే పరిమితమైన ఆరోగ్యశ్రీ సేవలను ఈ ప్రభుత్వం వచ్చాక 2,371 ఆస్పత్రులకు విస్తరించిందన్నారు. ఇతర రాష్ట్రాలలోని నెట్ వర్క్ ఆస్పత్రులను 72 నుంచి 204 కి పెంచింది వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు .టీడీపీ పాలనలో ఆరోగ్యశ్రీ నిధులన్నీ చంద్ర బాబు దుర్వినియోగం చేయగా.. నేడు గ్రీన్ ఛానల్ ద్వారా పారదర్శకంగా చెల్లింపులు జరుగుతున్నాయి. ఐదేళ్లలో ఆరోగ్యశ్రీ ద్వారా 42.91 లక్షల మందికి అక్షరాల రూ.13,471 కోట్ల విలువైన వైద్యసేవలు అందించడం జరిగిందని,. ఒక్క సెంట్రల్ నియోజకవర్గంలోనే 74,585 కుటుంబాలకు గత ఐదేళ్లలో రూ. 170 కోట్ల విలువైన వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ప్రజల ఇంటి వద్దకే వైద్యసేవలందించేలా ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలను మీరు అధికారంలో ఉండగా ఎందుకు ప్రవేశపెట్టలేకపోయారో చంద్రబాబు, తెలుగుదేశం నేతలు సమాధానం చెప్పాలన్నారు. వైద్యం కోసం ఏ పేదవాడు అప్పులపాలు కాకూడదనే తాపత్రయంతో ఉచిత వైద్య పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ సీఎం జగన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. బాబు అధికారంలో ఉన్న 2014-19 మధ్యకాలంలో ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. అలాగే ఈ ప్రభుత్వం వచ్చాక రూ.16,852 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలు, వివిధ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణంతోపాటు నాడు%-%నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రులను బలోపేతం చేయడం జరిగింది. కాదనగలరా..? అన్నారు. గత ఐదేళ్లలో వైద్యశాఖలో 54 వేల మేర పోస్టులను ఈ ప్రభుత్వం భర్తీ చేయడంతో.. నేడు ప్రభుత్వ ఆస్పత్రులలో పేదలకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందుతున్నాయన్నది నిజం కాదా..? అన్నారు. నీతిఆయోగ్ విడుదల చేస్తున్న ఆరోగ్య సూచీల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. అలాగే ప్రజలకు డిజిటల్ వైద్యసేవల కల్పనలో., రాష్ట్రంలోని పౌరులకు టెలీ మెడిసిన్ సేవల కల్పనలోనూ ఏపీ తొలి స్థానంలో నిలిచింది వాస్తవం కాదా..? పచ్చ నేతలు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క పౌరుడి ఆరోగ్య అవసరాలు తీర్చడమే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని మల్లాది విష్ణు తెలిపారు. అది చూసి ఓర్వలేక కూటమి నేతలు, పచ్చ మీడియా ఈ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నెట్ వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం రూ.3,566 కోట్లు చెల్లించిందని మల్లాది విష్ణు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తొలి రెండు నెలల్లో నెట్ వర్క్ ఆస్పత్రులకు రూ.366 కోట్ల చెల్లింపులు చేయగా.. తాజాగా మరో రూ. 200 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందన్నారు. కనుక బురదచల్లే చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. పేదలు, అభాగ్యులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## ఘనంగా నందమూరి చైతన్య కృష్ణ జన్మదిన వేడుకలు..



**కాకినాడ,మే 25 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ వారసుడు నందమూరి చైతన్య కృష్ణ జన్మదిన వేడుకలు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు, ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాంవర్మ, ఏలూరు జిల్లా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పు మురళీకృష్ణ, ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు కడప జగదీష్, రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, మండపాక సాయిరాం ఏర్పర్చిన భోజనాలను అన్నా ఎన్టీఆర్ జనార్దన్ కేరేజ్ ద్వారా 727వ రోజు పేదలకు పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కాసిం, మండపాక వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సునామీ వచ్చే ముందు మహాసముద్రమైన సైలెంటే



**విస్సన్నపేట,మే 25 (వార్తాప్రభ) :** సునామీ వచ్చే ముందు మహాసముద్రం అయినా సైలెంట్ గానే ఉంటుందని అదేవిధంగా టిడిపి గెలుపు అనే విజయోత్సవ సునామీ ముందు టిడిపికి ఈ సైలెంట్ సర్వసాధారణమని ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుద్దయ్య) మీడియా సమావేశంలో అన్నారు. వైసీపీ పై కక్ష టిడిపి గెలవాలనే ప్రేమ చంద్రన్న రాజ్యాన్ని తేవాలనే కసి వెరసి ఎన్నారైల సారధ్యం ఒకవైపు విజయవాడ పార్లమెంటు స్థాయిలో కేశినేని చిన్ని అదే విధంగా రాష్ట్ర స్థాయిలో ప్రతి ఒక్క పోటీ అభ్యర్థి వాడితో పాటు నాయకులు ప్రతి ఒక్క ఓటును ఒడిసిపట్టి పోలింగ్ బూత్ కు తెచ్చేందుకు రాత్రి పగలు నిద్ర ఆహారాలు మాని ఒక మహా యజ్ఞం వలె విజయ ఫలాలు అందించేందుకు అకుంఠిత దీక్షతో ఓటు లేని బుడ్డోడు నుండి అమరావతి రాజధానిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయు పండుగను చూసి చనిపోదా%శీ% అనుకునే మంచాన పడి దీర్ఘకాలంగా జీవన పోరాటం చేస్తున్న అవ్వ తాతల వరకు రామనామ జపం వలె చంద్రబాబు గెలుపు జపం చేయడం జరిగింది అన్నారు.గతంలో ఏ ఎన్నికలు జరగని విధంగా ఈ ఎన్నికలు సాగాయన్నారు. 20 14 ఎన్నికలలో జనసేన బిజెపి ఓటు బ్యాంకు సపోర్టు కన్నా 20 24 ఎన్నికలలో ప్రస్తుతం మాత్రం ఆయా పార్టీల ఓట్లు పూర్తిగా డైవర్ట్ కావడం జరిగిందన్నారు. నర్సాపురం గ్రామంలో గతం కన్నా ఈసారి ఓటు బ్యాంకు 95 శాతం పైగా తన వల్లనే పెరిగిందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కుటుంబాలలో అత్యధికలు టిడిపి వైపు ఉన్నారన్నారు. సామాన్యులకు ఆపద వచ్చినప్పుడు భరోసా ఇచ్చినవాడే కలకాలం గుర్తుంటాడని చెప్పారు.ఆంధ్ర ఆడపడుచులు వాస్తవాలు తెలుసుకున్నారని వారు సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రన్న ముఖ్యమంత్రి చేసేందుకు సూపర్ సిక్స్ పథకాల సాక్షిగా తమ దీవెనలు అందించారన్నారు. పోలింగ్ ముగిసిన రెండు రోజులు వరకు టిడిపి గెలుపు నల్లేరు పై నడక అని చెప్పిన యూట్యూబ్ నిర్వాహకులు గవ్వల శాస్త్రం అంకెల శాస్త్రం జాతకం సైపాలజిస్టులు యూటర్న్ తీసుకోవడం యోగ మాయ మాత్రమే అన్నారు. బాక్స్ లో పడిన ఓట్లు విజయం ఉల్టా పల్టా అవటానికి ఇది బిగ్ బాస్ సీజన్ కాదని చంద్రన్న పవన్ అన్నల నాయకత్వంలో కూటమి సీజన్ మాత్రమే అని చెప్పారు. ఎవరెన్ని గజ కన్నా గోకర్ణ టక్కు టమార విద్యలు చూపిన ధర్మం పక్షాన మాత్రమే గెలుపు ఉంటుందన్నారు.

## వైభవోపేతంగా శ్రీశ్రీ శ్రీ రామప్ప లచ్చప్ప జాతర రథోత్సవం



**నందవరం,మే 25 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం కనకవీడు పేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ రామప్ప శ్రీ శ్రీ శ్రీ లచప్ప జాతర సంధర్భంగా రథోత్సవ మహొత్సవానికి హాజరైన మండల టిడిపి నాయకులు గురురాజ్ నీ పేట సర్పంచ్ ఉదయ్ గౌడు గురురాజ్ దేశాయ్ ని శాలువ పూలమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు సామెల్ రమేష్ ఉరుకుందు మహిళలు పెద్దలు ఘనంగా జరుపుకున్నారు

## చెట్లను పెంచుదాం కాలుష్యాన్ని తరిమికొడదాం..

● క్లస్టర్ ఇన్చార్జి కాసిం వలి



**నందవరం,మే 25 (వార్తాప్రభ) :** నందవరం మండలంలో మాచాపురం వీధి వీధికి ఇంటింటికి చెట్టు నాటే నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ సర్పంచ్ ఖాసీంవాలి సతీమణి కరిష్మా భాను ఉద్దేశించి మాట్లాడుతూ చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం ప్రతి ఒక్కరూ చెట్టును పెంచడం మన లక్ష్యం. కార్యక్రమంలో పెద్దలు కలిసి చెట్లు నాటారు.

## ఇంటి నిర్మాణాలకు మేరువా మట్టి అందని ద్రాక్షేనా?

● తిరువూరు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పెనుగొండ రామచంద్ర రావు





**విస్సన్నపేట,మే 25 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో బ్యాంకులు మరియు ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు సైతం గృహ నిర్మాణాలకు కోట్లాది రూపాయల రుణాలు ఇచ్చేందుకు తలుపు తట్టి మరి ఎంతో ఆసక్తి చూపుతున్న మేరువా మట్టి సమస్యతో గృహ నిర్మాణ దారులు మానసిక ఒత్తిడికి గురవటం దురదృష్ట కరమని తిరువూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు ప్రభుత్వ చర్యలను దూయబట్టారు.ఐరన్ సిమెంట్ ఇసుక సెంట్రింగ్ రాడ్ బెండింగ్ పెయింటర్లు తదితర భవన నిర్మాణ కార్మికులు తోపాటు టౌన్ ప్లానర్స్ కూడా సర్వం అందుబాటులో ఉన్న ఒకవైపు రాజకీయ పార్టీలు సొంత ఇంటి కలలు సహకారం చేస్తాం మేము అధికారంలోకి వస్తే అని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రచారం చేసి ఓట్లు పొందటం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. డిమాండ్ సప్లై సూత్రం ఆధారంగా ఏ వస్తువైనా మార్కెట్ లో సరఫరా తక్కువగా ఉంటే ఆ వస్తువు ధర ఆకాశాన్ని అంటటం అందరికీ తెలుసని అదేవిధంగా వందలాది ట్రక్కులు మెరువా మట్టికి రియల్ ఎస్టేట్ యాజమాన్యాలకు అనుమతులు ఇస్తూ ఉన్న ప్రభుత్వ అధికారులు ఒక సామాన్యుడు ఇంటి నిర్మాణం చేసుకోవడానికి ప్రప్రదంగా కావలసిన మేరువా మట్టి అనుమతులు మాత్రం ఇచ్చేందుకు అధికారులకు మనసు రావడంలేదని జన్యూన్ గా నిర్మించే ఇంటి నిర్మాణాలకు ఏ అధికారి కూడా కాలు అడ్డు పెట్టరాదని చట్టం చేయాలని సర్వత్ర కోరుతున్నారు అన్నారు.షరతులు విధించడం వలన మేరువా సప్లై నిలిచిపోవడం తద్వారా పేదలు సొంత ఇంటి కలల సాకారం కన్న కలలు పగటి కలలుగా మిగిలిపోవాల్సిందేనా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకోబడే ప్రజాస్వామ్య దేశంలో ఇంటి నిర్మాణాలు మేర-వా మట్టి అనుమతులు లేక నెలలు తరబడి పునాదులు శిథిలావస్థలోకి రావడం చూస్తూనే ఉన్నామని వారి ఉసురు కొట్టుకోవద్దన్నారు. వాస్తవానికి గ్రామ గ్రామాన అఖిలపక్షం ఏర్పాటు చేసి ఇంటి నిర్మాణాలకు అనుమతులను సచివాలయాల పరిధిలోనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావడానికి పరమపద సోపానంగా అఖిలపక్ష కమిటీలు అధికారులు ఇన్వాల్వ్ చేసి వేయాలన్నారు . మేరువా మట్టి సరఫరాలో ఖర్చులతో కలిపి రేటు నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## జీవితానికి మార్గదర్శకాలు గ్రంథాలయాలు

● గ్రంథాలయాధికారి పి సంపత్ కుమార్



**విజయవాడ,మే 25 (వార్తాప్రభ) :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా శనివారం ఉదయం మొదటిగా విద్యార్థులచే పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, నీతి కథలు చదివించి చెప్పిండమైనది. తదుపరి రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి సుబ్బన్న గణితంలో సులభతర మెళుకువలలో శిక్షణ ఇవ్వడమైనది రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి, కె.కనక దుర్గా దేవి తెలుగు పద్యాలు, శ్లోకాలలో శిక్షణ ఇవ్వడమైనది. సమాజ సేవకు రాలు టి.అన్నపూర్ణ తెలుగు శుభాషితాలలో శిక్షణ ఇవ్వడమైనది. టీచర్ కె. కనక దుర్గా దేవి పోలీసు వ్యవస్థ రెడ్, గ్రీన్ సిగ్నల్స్,రోడ్లు, నడక, వాహనములు రవాణా నియంత్రణ పద్ధతుల గురించి చిన్నారులకు శిక్షణ ఇవ్వడమైనది. రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి సమ్మర్ క్యాంప్ లో భాగంగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న గ్రంథాలయ పాఠకులకు కూడా తెలుగు భాష యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ.. దేశభాషలందు తెలుగు లెస్స గురించి అర్థం వివరించి, తెలుగు భాషలో డిటెక్షన్ చెప్పి , కరెక్షన్స్ చేసి వారికి చిన్ననాటి చదువు కున్న రోజుల గుర్తులు జ్ఞాపకం చేసినందుకు పాఠకులు కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ గ్రంథాలయాలు-ఉపయోగలు గురించి మాట్లాడుతూ గ్రంథాలయాలు మనిషి జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, జీవితానికి మార్గ దర్శకాలు గ్రంథాలయాలు అన్నారు. విద్యార్థులు చదువువల్ల కలిగే పరమార్థాన్ని తెలుసు కోవాలని అప్పుడే చదువుపై తగు విధమైన శ్రద్ధ కలుగుతుందని అన్నారు. తదుపరి విద్యార్థులకు గ్రంథాలయాలు -ఉపయోగాలు అను అంశము పై వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొనడమైనది.

## పవన్ కళ్యాణ్ త్యాగంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం :పంతం నానాజీ



**కాకినాడ,మే 25 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ త్యాగం అద్భుతమైన ఫలితాలు ఇచ్చి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందని కాకినాడ రూరల్ కూటమి తరపున పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు(నానాజీ) వ్యాఖ్యానించారు.స్థానిక జనసేన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ రూరల్ లో సుమారు 20వేలు మెజారిటీతో తాను గెలుపొందబోతున్నానని ధీమా వ్యక్తంచేశారు.రాష్ట్రం మొత్తం పిఠాపురం, కాకినాడ రూరల్ పై దృష్టి నిలిపిందన్నారు.ఓట్ల లెక్కింపులో దౌర్జన్యాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని విశ్వనీయ సమాచారం ఉందని,తమ కూటమి తరపున నాయకులు,కార్యకర్తలు పారదర్శకంగా ఉన్నామన్నారు. నాయకులు కార్యకర్తలు పూర్తి స్థాయిలో సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు.అందరూ శాంతియుతంగా ఉండాలన్నారు.లెక్కింపు పూర్తయి డిక్లరేషన్ ఫారం తీసుకునే వరకు ఏజెంట్లు బయటకు రావద్దని సూచించారు. పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనతో కూటమి ఏర్పాటుకు తోడ్పడ్డారన్నారు.చంద్రబాబు దూరదృష్టి రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం పార్టీలు కాకుండా ఎన్డీఏ కూటమి ఉందన్నారు. ఎవరూ మనల్ని విడదీయలేరన్నారు. గత రెండు నెలలుగా తనకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గెలిచిన తర్వాత విద్య వైద్యం, ప్రజలు స్థానిక సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి టీమ్ వర్క్ చేస్తామని అన్నారు.ఆర్భాటాలకు పోకుండా ప్రజలకు పనికొచ్చే పనులు చేస్తామన్నారు.కాకినాడ రూరల్ లో నకిలీ ఇళ్ళ పట్టాలు పంపిణీ చేద్దామనుకున్నా,వాటిని సమర్ధవంతంగా అడ్డుకున్నామన్నారు. ఇంకా ఎక్కడైనా నకిలీ పట్టాలు ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుబ్బలక్ష్మికి వైశ్య ప్రముఖుల నివాళి

● చక్కా చెన్నకేశవరావుకు పరామర్శించిన నేతలు



**గుడివాడ,మే 25 (వార్తాప్రభ) :** కీ॥ శే॥ చక్కా సుబ్బలక్ష్మి 11వ రోజు కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక ఏలూరురోడ్లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బలక్ష్మి భర్త ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధికార ప్రతినిధి చక్కా చెన్నకేశవరావును పలువురు వైశ్య ప్రముఖులు పరామర్శించి, సుబ్బలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ రిటైల్ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు తాడిపర్తి వెంకట రమణ, గోకవరపు శ్రీనగేష్, గోకవరపు సునీల్, తుంపూడి నాగ వెంకట సాంబశివరావు, బచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ, బచ్చు ఉమామహేశ్వరరావు, అమరావతి శ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రం కార్యనిర్వాహక సభ్యులు మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ, ఉటుకూరి నాగేశ్వరరావు, ఎల్ఎస్ఆర్ ఆంజనేయులు, మాటూరి రంగనాథ్, తిరివీధి వెంకట సుబ్బారావు, గోకవరపు సునీల్, మానేపల్లి రఘురాం, దోసపాటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొడక్షన్, సేఫ్టీ సింగరేణికి రెండు కళ్ళు!!

● అధికారులు, ఉద్యోగులు, కార్మికులు కంపెనీ మనుగడ కోసం పనిచేయాలి ● బలరాం నాయక్, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 25 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రొడక్షన్, సేఫ్టీ సింగరేణికి రెండు కళ్ళు అని అభివర్ణించారు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్. ఈ మేరకు శనివారం సింగరేణి వివిధ ఏరియాలో జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు సి అండ్ ఎండి. వీడియో కాన్ఫరెన్స్లో అధికారులకు ఈ సందర్భంగా పలు సూచనలను చేస్తూ.... అధికారులు, ఉద్యోగులు, కార్మికులు కంపెనీ మనుగడ కోసం పనిచేయాలి అని తెలిపారు. రక్షణ సూత్రాలను పాటిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలి అని తెలిపారు. ఓవర్ బర్డెన్ తొలిగింపు, యంత్రాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలన్నారు. ఓపెన్ కాస్ట్ లలో వర్షపు నీటిని తొలగించడానికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ మే 25 (వార్తాప్రభ)** : జూన్ 1న శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా, కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో శ్రీ హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం ప్రతాప్ ని శనివారం శ్రీ హనుమాన్ భక్తమండలి సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ భక్తమండలి సభ్యులు జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉల్పీ వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, జిట్టా బల్వంత్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ధనలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ శుభారంభం



**అడ్డగూడూరు: మే 25 (వార్త ప్రభ)** మండల కేంద్రంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆశీస్సులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ ధనలక్ష్మి ఎంటర్ప్రైజెస్ హార్డ్ వేర్ షాపును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆశీస్సులతో ప్రారంభిస్తున్నట్లు ప్రో పూలపెల్లి భీష్మ రెడ్డి, ఇమ్మడి సంతోష్ లు తెలిపారు. ప్రారంభోత్సవానికి అడ్డగూడూరు మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు హాజరైనారు. ఈ కార్యక్రమంలో చొల్లరామారం మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు నిమ్మనగోటి జోజి గారు, గోలి రాంరెడ్డి, బాలెంల సైదులు, బండి వెంకన్న, బోడ యాదగిరి, మట్టిపల్లి గంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, చెరుకు వెంకన్న, బీసీ సంఘం నాయకులు తుప్పతి బీరప్ప, అజింపేట సైదులు, వెంకన్న, లింగమల్లు, దప్పు మల్లేష్, బాలెంల మహేందర్, బాలెంల నరేష్, సుంఖరబోయిన అఖిల్ యాదవ్, బాలెంల మధుకర్, మేకల పవన్ .తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా యూత్ అచీవ్మెంట్ అవార్డు అందుకున్న మండల యువతి



**ఎల్లారెడ్డి మే 25 (వార్త ప్రభ)** నాగిరెడ్డి పేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి తమ్ముడు రమేష్రెడ్డి కూతురు "అనన్య" అమెరికాలోని వాషింగ్టన్లో పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు, అమెరికా ప్రభుత్వం యూత్ అచీవ్మెంట్ అవార్డు ప్రకటించింది. శనివారం తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో అనన్యకు అవార్డు అందజేశారు. అనన్య యుఎస్ఏ లో వుంటున్నారు.

# విద్యావంతులూ...! విజ్ఞతతో ఓటెయ్యండి...!!

● హక్కుల కోసం పోరాడే వ్యక్తులనే ఎన్నుకోండి ● బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం మే 25 (వార్త ప్రభ)** :విద్యావంతులు విజ్ఞతతో ఆలోచించి హక్కుల కోసం పోరాడే స్వతంత్ర్య అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ గౌడ్ ను గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ కోరారు. శనివారం అశోక్ కుమార్ గౌడ్ కు మద్దతుగా జిల్లా కోర్టు ఆవరణలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అశోక్ ను గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు గత రెండున్నర సంవత్సరాలుగా నిరుద్యోగులకు ఏ సమస్య వచ్చినా అశోకా హెల్ప్ లైన్ డెస్క్ ద్వారా సమస్యలను పరిష్కరించడమే కాకుండా గ్రూప్-2 గ్రూప్-3 పోస్టుల పెంపు కోసం పోరాటం చేయడమే కాక, టిఎస్పిఎస్సీ లో 16 పేపర్ల లీకేజ్ విషయాన్ని తెలంగాణ సమాజానికి మొట్టమొదటగా తెలియజేసారు. జీఓ 46 ద్వారా నష్టపోతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. 15 సంవత్సరాలు వివిధ దినపత్రికలలో జర్నలిస్టుగా పనిచేశారని, గత ప్రభుత్వ హయంలో నిరుద్యోగ యువత కోసం పోరాడుతున్న అశోక్ పై 12 క్రిమినల్ కేసులు నమోదు చేసినా తన పోరాట పటిమను వదిలిపెట్టకుండా పోరాడుతున్నాడని, పట్టభద్రులందరూ ఓటింగ్ లో పాల్గొని నిజాయితీగల అశోక్ సీరియల్ నెంబర్ 18పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో అంబటి రమేష్, మారేపల్లి సుఖేష్, ఆకాష్, ఆనంద్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాలకు 60 శాతం ఉన్న ఓట్ల ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించాలి

● రిజర్వేషన్లు ప్రకటించిన అనంతరమే లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలి ● లేదంటే ఎలక్షన్స్ ఆపుతాము ● తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.



**హైదరాబాద్,మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సంఘా బీసీ సంఘాలతో బేటి జరిగింది. బీసీ కులాలకు 60 శాతం ఉన్న బీసీ ఓట్ల ప్రకారం రిజర్వేషన్లు బీసీలకు ప్రకటించిన అనంతరమే సర్పంచ్, ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ,ఎంపీపీ , జడ్పీ చైర్మన్, లోకల్ బాడీస్ ఎలక్షన్స్ పెట్టాలని, లేదంటే ఎలక్షన్స్ ఆపుమని రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మరియు జాతీయ బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వీ శివకృష్ణ గౌడ్, ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఇమాపురం వెంకటేష్ గౌడ్లా మీడియాతో తెలిపారు. బీసీ సంఘాలు ఐక్యమత్యంగా ఉండి రానున్న రోజుల్లో సత్తా చాటుతామని మీడియాకు పిలుపునిచ్చారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ రాజు యాదవ్ జన్మదిన వేడుకలు

● శుభాకాంక్షలు తెలిపిన అంజలి యాదవ్ మరియు మిత్ర బృందం



**కూకట్ పల్లి,మే 25 (వార్తా ప్రభ)**:కూకట్ పల్లి "వార్తా ప్రభ" జోన్ స్టాఫ్ రిపోర్టర్ రాజు యాదవ్ జన్మదిన వేడుకలు వివేకానంద నగర్ లో ఘనంగా జరిగాయి. శనివారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్ కార్యాలయం లో రాజు యాదవ్ చే కేకు కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంజలి యాదవ్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ గా ప్రజలకు సమాజానికి ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరిస్తున్న రాజు యాదవ్ భగవంతుని దీవెనలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యంతో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి బీసీ దళ్ అధ్యక్షులు రిషి యాదవ్, సంతోష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఎస్సై రాములు చేతుల మీదుగా యువతకు క్రికెట్ టీషర్ట్స్ పంపిణీ



**భీమవరం,మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భీమారం మండలం, కాజిపల్లి గ్రామం లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్ యాదవ్ పెళ్లిరోజు సందర్భంగా కాజిపల్లె క్రికెట్ టీం కి భీమారం మండల కేంద్రంలో ముఖ్య అతిథి ఎస్సై రాములు చేతులమీదుగా 13 క్రికెట్ జెర్సీ టీ షర్టు స్పాన్సర్ చేయబడింది. ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ యువత భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని, మద్యం మత్తు పదార్థాలకు బానిస కావద్దని, బాగా చదువుకొని మంచి ఉన్నత స్థాయిలో వెళ్లాలన్నారు. ప్రభుత్వ రిజర్వేషన్ లో జాబులు సంపాదించాలని, క్రీడారంగంలో ముందుండాలని యువతకు స్ఫూర్తిదాయకం వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భూమన్న, హెడ్ కానిస్టేబుల్ మాచర్ల రైటర్ పున్నం, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, హోం గార్డ్ లక్ష్మన్న, కాజిపల్లి క్రికెట్ టీం దయ్యాల కుమారస్వామి, బీరేష్ దార వేణి రాకేష్ రాస రవితేజ దయ్యాల రాకేష్ అవరగాని ఉమేష్ యాదవ్ బోయిని శ్రీనివాస్ యాదవ్ చెవ్వ శివ మరియు నాయకులు పాల్గొన్నారు.

# "తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి" ఎమ్మెల్యే మందుల సామెల్



**అడ్డగూడూర్: మే 25 (వార్త ప్రభ)**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకు పట్టభద్రులంతా మూకుమ్మడిగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం ధర్మారం గ్రామంలో ఎమ్మెల్యే మందుల సావేృల్ నివాసంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మందల సామిల్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలవడం ఖాయం అని ఎమ్మెల్సీ గా మల్లన్న సైతం గెలుస్తారని జూన్ 4న ఫలితాల తరువాత పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలకు సిద్ధం కావాలని అన్నారు. నల్గొండ ,వరంగల్ ,ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని మల్లన్న గెలుపు ఖాయం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలబోయిన లింగయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి నిమ్మనగోటి జోజి. పాశం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గోలి రామ్ రెడ్డి, పైల సోమిరెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పాటీ సబిత రామ్ కుమార్ రెడ్డి, లింగాల నర్సిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బాలె%శీ% ల సైదులు. బల్లిక వెంకన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డిస్నీ ల్యాండ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**కామారెడ్డి మే 25 (వార్త ప్రభ)** కామారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ చర్చి గ్రౌండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన డిస్నీ లాండ్ ఎగ్జిబిషన్ ను శనివారం మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# "ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ఎస్సి 1990 -1991 బ్యాచ్"

**అడ్డగూడూరు: మే 25 (వార్త ప్రభ)** అడ్డగూడూర్ మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన చింత వెంకటయ్య భార్య చింత కల్పన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కి ఇద్దరు ఆడపిల్లలు ఉండడంతో శనివారం 1990- 91 ఎస్ఎస్సి బ్యాచ్ సహకారంతో రూ, 15000 వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్కు బిక్షం రెడ్డి, కే .నరేందర్, టి. శ్రీనివాస్, దొడ్డి రమేష్, డి. సోమయ్య, కె. వెంకన్న ఉన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం




**భద్రాద్రి కొత్తగూడెం మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ లో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తెలిపారు శనివారం మండలంలోని సీతంపేట బంజారా రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడు తూలాజుగా ఉన్న సంచులలో విత్తనాలు కొనుగోలు చేయరాదని అన్నారు రైతుల విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత డీలర్స్ నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు విత్తన ప్యాకెట్, బిల్లును పంట కాలం పూర్తయో వరకు భద్రంగా దాచుకోవాలని రైతులకు సూచించారువ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికంత డిల్లర దగ్గర మాత్రమే విత్తనాలు కోనుగులు చేయాలి. అన్నారు ఈ కార్యక్రమంలో ఏడిఏ రమేష్ ఎవో నర్మద, ఏ ఈ ఓ శరత్, (ప్రనూష, డీలర్లు ,నాగేశ్వరరావు , రాము, రామరాజు సత్తారు రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది పిల్లలను సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




**భద్రాద్రి కొత్తగూడెం మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఇంటర్మీడియట్, పదో తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన పోలీస్ సిబ్బంది పిల్లలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా సత్కరించారు. జిల్లా పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పిల్లలు 35 మంది విద్యార్థినీ, విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులను అభ్యసించి మంచి ర్యాంకులను సాధించి తమ తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని పోలీస్ శాఖలో అహర్నిశలు ఎంతో కష్టపడి విధులు నిర్వర్తిస్తున్న తమ తల్లీదండ్రుల కలలను సాకారం చేయాలని తెలిపారు. జీవితంలో నీతి, నిజాయితీ పట్టుదలతో సాధిస్తే సాధ్యం కానిది ఏదీ లేదని తెలియజేసారు. ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే దశలోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ దశలో కష్టపడి చదివుకుని భవిష్యత్తులో మంచి స్థానానికి చేరుకొని తల్లిదండ్రులు గర్వపడేలా నడుచుకోవాలని సూచించారు. పోలీస్ కుటుంబం నుంచి వచ్చిన తాను కూడా తన తల్లీదండ్రుల కష్టం, కృషి వల్లనే కష్టపడి చదివానని తెలియజేసారు అనంతరం పోలీస్ సిబ్బంది పిల్లలకు వారి తల్లీదండ్రుల సమక్షంలో ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎంటిఓ సుధాకర్, ఆర్ఐ హోమ్ గార్డ్స్ నరసింహరావు, ఆర్ఐ ట్రైనింగ్స్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిఎంహెచ్వో సస్పెన్షన్



**కామారెడ్డి మే 25 (వార్త ప్రభ)** కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళ వైద్యులపై లైంగిక వేధింపుల వ్యవహారంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్ సింగ్ సస్పెన్షన్ కు గురయ్యారు. రాష్ట్ర ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు సస్పెన్షన్ ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. ఆయనపై పోలీస్ స్టేషన్ లో ఏడు కేసులు నమోదు కావడం, విచారణ నివేదిక ఆధారంగా ఆయనను సస్పెండ్ చేశారు.

# ఎడిటోరియల్

## తొలి ట్రెండ్స్ లో టీడీపీకే ఆధిక్యం !?

ఏపీలో జూన్ 4న ఏమి జరగనుంది అన్నది ఒక ఎడ తెగని ఉత్కంఠ. అయితే ఆ రోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి కౌంటింగ్ స్టార్ట్ అవుతుంది. ఏపీ వ్యాప్తంగా ఉన్న మొత్తం ఉమ్మడి పదమూడు జిల్లాలలో కూడా శరవేగంగా ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. ఈసారి పోలింగ్ లో ఒక కీలక డెసిషన్ తీసుకోబోతున్నారు.అదేంటి అంటే పోస్టల్ బ్యాలెట్ ని మొదట లెక్కించడం. సాధారణంగా కూడా అదే జరుగుతుంది. కానీ ఈసారి మరింత ఫోకస్ గా దీని మీద ఈసీ దృష్టి పెట్టడానికి కారణం పోస్టల్ బ్యాలెట్ కూడా ఆషామాషీ రికార్డు క్రియేట్ చేయలేదు. ఏకంగా కొన్ని జిల్లాలలో అయితే నూరు శాతం కూడా ఓటింగ్ నమోదు అయింది.దాంతో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టడానికి ప్రత్యేకంగా టేబిల్స్ వేసి మరీ ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఏకంగ అయిదు లక్షల దాకా పోస్టల్ బ్యాలెట్ పోల్ అయింది ఈసారి అని అంటున్నారు. సాధారణ ఎన్నికలతో పాటుగానే వాడిగా ఇది జరిగింది అని చెబుతున్నారు. దీంతో మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కించి ఆ మీదట సాధారణ ఓట్లను లెక్క పెడతారు అని అంటున్నారుపోస్టల్ బ్యాలెట్ లో ఎక్కువ శాతం ఓట్లు ఎవరికి పడ్డాయి అంటే టీడీపీ కూటమికి అని అనధికారికంగా ప్రచారం సాగుతోంది. ఉద్యోగులు ఉపాధ్యాయులు వివిధ వర్గాలు సర్కార్ మీద ఆగ్రహంగానే ఇంత పెద్ద ఎత్తున ఓట్లు వేశారు అని అంటున్నారు. అదే జరిగితే మాత్రం వైసీపీకి బిగ్ షాక్ అని అంటున్నారు.ఇక ఒక ప్రముఖ సర్వే సంస్థ విశ్లేషకుడి అంచనా ప్రకారం చూస్తే నూటికి డెబ్బై అయిదు శాతం ఓట్లు కూటమికి పడ్డాయని అంటున్నారు. అంటే ఇది భారీగా వైసీపీకి నష్టం గా మారే అంశం. ఇక ఉదయాన్నే కౌంటింగ్ ప్రారంభం అయితే మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గంలో వచ్చే మెజారిటీలు అన్నీ భారీ ఎత్తున టీడీపీ కూటమికే వస్తాయని అంటున్నారు.దాదాపుగా నూటికి తొంబై శాతం నియోజకవర్గాల్లో తొలి ట్రెండ్స్ లోనే టీడీపీ ఆధిక్యతను గట్టిగా చాటి చెబుతాయని అంటున్నారు. ఇక ఒక్కో జిల్లాలో సగటున ఏకంగా ముప్పై వేల దాకా పోస్టల్ బ్యాలెట్ పడింది. అంటే జిల్లాలో ఎవరేజ్ లెక్కన పది అసెంబ్లీ సెగ్మెంట్లు ఉంటే మూడు వేల ఓట్లు తక్కువ కాకుండా పోస్టల్ ఓట్లు జత కలుస్తాయన్న మాట. ఈసారి హోరా హోరీ పోరుగా సాగిన సంగతి విధితమేఅలాంటపుడు నూటికి డెబ్బై అయిదు శాతం ఓట్లు కూటమికి పడ్డాయని ప్రచారం సాగుతోంది. చాలా చోట్ల వేయి అయిదు వందల ఓట్లతో గెలుపు ఓటములు సాగితే మాత్రం ఈ పోస్టల్ బ్యాలెట్ అక్కడ ఫలితాన్ని డిసైడ్ చేస్తుంది అని అంటున్నారు. ఆ విధంగా మొత్తానికి మొత్తం ఫలితాన్నే చేంజ్ చేసే సత్తా పోస్టల్ బ్యాలెట్ కి ఈసారి ఉంది అని అంటున్నారు.దాంతో ఇపుడు ఎవరైనా మెజారిటీలు అంటే పది వేలకు పై చిలుకు ఓట్లు సాధిస్తేనే తప్ప పోస్టల్ బ్యాలెట్ ప్రభావాన్ని తప్పించుకోలేరు అని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే తొలి ట్రెండ్స్ టీడీపీ కూటమికి అనుకూలంగా రావడం అంటే జనవరి 4 తొలి గంటల్లోనే ఏపీలో విపక్షం సంతోషాన్ని ఎవరూ ఆపలేరని అంటున్నారు. మధ్యాహ్నానికి ఫలితం తుది రూపు తెలియవచ్చు.అపుడు ఈ తొలి ట్రెండ్స్ ఓట్లు ఎంత మేరకు గెలుపుని శాసిస్తాయో చూసిన మీదట ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో విజేత నిర్ణయం అవుతారు. అంతవరకూ మాత్రం కూటమి ఆనందాన్ని జోష్ ని ఎవరూ ఆపలేరు అని అంటున్నారు. ఇక అసలు ఫలితాల్లో కూడా కూటమి కనుక జోరు ప్రదర్శిస్తే ఏపీ రాజకీయం టోటల్ చేంజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## హింస, గొడవలకు ప్రేరేపించకుండా అన్ని పార్టీ నాయకులు సహకరించాలి



**కంకిపాడు మే 25 (వార్తా ప్రభ, ప్రతినిధి)** జూన్ 4వ తేదీన ఎన్నికల ఓట్లు లెక్కింపు రోజు ఎటువంటి హింసలకు పాలపడకుండా, గొడవలను ప్రేరేపించకుండా అన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సహకరించాలని టౌన్ పాడి సీ.ఐ వి. శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడు లోని రాయల్ కళ్యాణ మండపంలో అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున డీజేలు, బైక్ సైలెన్సర్ తీసి అల్లర్లు చేయడం, బాణసంచా కాల్చడం నిషేధం అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వలన సభలు,సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత గెలిచిన అభ్యర్థి నాయకులు, కార్యకర్తలు ఓడిన అభ్యర్థి ఇల్లుల వద్దకు వెళ్లి రెచ్చగొట్టే విధంగా వ్యవహరించకూడదన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. గొడవలు చేసిన, హింసకు ప్రేరేపించే విధంగా రెచ్చగొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు ఎస్.ఐ1 డి. సందీప్, ఎస్. ఐ 2 తాతాచార్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదాన ట్రస్ట్ కి విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆలయము నందు ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానము పథకంనకు విస్సా కోడూరు, పశ్చిమ గోదావరి జిల్లా కి చెందిన దాత మీసాల రేణుకా స్వాతి రూ.1,01,116/-లను శనివారం విరాళముగా ఆలయ అధికారులను కలిసి దేవస్థానమునకు అందజేశారు.దాతకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనము, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

## వేసవి శిక్షణ శిబిరంతో చిన్నారుల్లో మానసిక ఉల్లాసం, మేధో వికాసం

### • జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిన్నారుల్లో మానసిక ఉల్లాసం, మేధో వికాసానికి వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయని, స్వచ్ఛందంగా చిన్నారులకు వ్యాయామం, నృత్యం వంటివి నేర్పించడంతో పాటు ప్రతిభను పెంచేలా వివిధ అంశాల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు.స్థానిక న్యూ ఆర్టీసీ కాలనీ మదర్ థెరిస్సా మునిసిపల్ పార్కులో లయన్స్ క్లబ్ ఆఫ్ పేరాల అంకినీడు ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరై వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ చిన్నారులకు ఆరోగ్యకరమైన వినోదాన్ని అందించడంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల వంటి జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. వేసవి సెలవులు విద్యార్థులకు ఆటవిడుపు అయినప్పటికీ రోజులో కొంత సమయాన్ని వారికి నచ్చిన అంశాల్లో శిక్షణ పొందగలిగితే భవిష్యత్తులో మరింత రాణించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పేరాల అంకినీడు ఆధ్వర్యంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా చిన్నారులకు స్వచ్ఛందంగా నెల రోజుల పాటు వ్యాయామం, క్రీడలు, పెయింటింగ్, నృత్యం, ధ్యానం, గీతాలాపన వంటి అంశాల్లో నైపుణ్యంగల శిక్షకులతో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. శిక్షణ ముగించుకున్న చిన్నారులకు కథల పుస్తకాలను ఉచితంగా అందజేయడం, నేర్చుకున్న అంశాల్లో పోటీలు నిర్వహించి చిన్నారులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందించడం ద్వారా వారిని మరింత ప్రోత్సహించినట్లవుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, కాలనీల అసోసియేషన్లు ముందుకొచ్చి మరిన్ని శిబిరాలను నిర్వహించి చిన్నారులను అన్ని రంగాల్లో పురోగతి సాధించేలా కృషిచేయాలని కోరారు.



ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వాహకులు టి.సరోజ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు విద్య, విజ్ఞానం, శారీరక, మానసిక ఆరోగ్యం వంటి అంశాలను నిర్లక్ష్యంగా చేయకుండా ఉండేలా సెలవులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు కొంత సమయాన్ని శిక్షణ శిబిరంలో గడిపి నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో నెల రోజుల పాటు శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. శిబిరంలో దాదాపు 75 మంది పిల్లలకు పలు అంశాల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు చిన్నారులకు దంతవైద్య చికిత్స శిబిరం నిర్వహించి దంత సమస్యలను గుర్తించడంతో పాటు ఉచితంగా పేస్టు, బ్రష్‌లు, మందులను అందించడం జరిగిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో శిబిరం సమన్వయకర్త డి.శ్రీనివాసన్, గ్రూప్ కంట్రోలర్ జి.సాయి తేజస్వి, యోగా టీచర్ పి.కమల, డ్యాన్స్ టీచర్ ఎ.శోభ, డ్రాయింగ్ టీచర్ ఎస్.రమ్య, స్టోరీ టీచర్లు ఎల్.శ్రీలత, బి.చంద్రకళ, దంత వైద్య నిపుణులు డా. అట్లూరి నాగేంద్రకుమార్, శిక్షణ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మయూరి శ్యామ్ వితరణతో అన్నదాన కార్యక్రమం




**గూడూరు, మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి జిల్లా, గూడూరు లో శనివారం న శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు,విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సి సి మెంబర్ రొటేరియన్ డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు నెలలో వక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగామయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ముందుగా మా అమ్మ గారు ద్వారా ఈ వృద్ధాశ్రయం వచ్చి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు..రోటరీ క్లబ్ వెస్ట్ అధ్యక్షుడు సనత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ రోటరీ క్లబ్ వెస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన దానికి ధన్యవాదాలు అన్నారు.తను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ %ఢ% బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ ,బలరాం రెడ్డి మరియు కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

## బంగారు పథకం నకు విరాళము అందజేత



**విజయవాడ పశ్చిమ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై డోనార్ సెల్ లో వి టి సి, హెూసహళ్లి, బెంగళూరుకు చెందిన గురువెల్లి వసంత కుమార్, పద్మ మరియు కుటుంబసభ్యులు రూ.1,00,008/-ల ను శ్రీ అమ్మవారి ఆలయం స్వర్ణ తాపడం పనుల నిమిత్తం ఆలయ అధికారులను కలిసి విరాళంగా అందజేశారు.ఆలయ అధికారులు వీరికి కనక దుర్గమ్మ అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం చేసి , అమ్మవారి ప్రసాదములు, శేష వస్త్రం మరియు చిత్రపటం అందజేశారు.

## 2024 లో గెలిచిన పార్టీనే 2029 లో కూడా గెలుస్తుంది !?

**అమరావతి మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇది జోస్యమా అంటే కాదు, విశ్లేషణ మాత్రమే. అయితే ఇది లాజిక్ కి అందే విశ్లేషణగానే చూడవచ్చు. అసలు ఈసారి విజయం ఏ పార్టీకి అయినా ఎందుకు అంత అవసరం అంటే వారికి కూడా 2024, 2029 రెండు ఎన్నికల ప్రాధాన్యత తెలుసు. అందుకే ఈసారి ఎలాగైనా గెలుపు సాధించాలని ప్రాణాలకు సైతం తెగించి పోరాడారు అని అంటున్నారు.ఇక ఈసారి ఎన్నికల్లో వైసీపీ కానీ టీడీపీ కానీ గెలుస్తుంది. ఈ రెండు పార్టీలే ఏపీలో ఉన్నాయి కాబట్టి వేరే చర్చ అవసరం లేదు. ఇక గెలిచిన పార్టీకి 2024 2029 మధ్యలో అన్నీ సానుకూల అంశాలే ఉంటాయని అంటున్నారు. ఎందుకంటే తొలి పదేళ్ళ బాలారిష్టాలు తొలగి ఒక స్పష్టమైన లక్ష్యం దిశగా ఏపీ సాగే కీలక కాలం ఇది.ఈ సమయంలో ఎవరు అధికారంలో ఉన్నా తప్పకుండా అభివృద్ధి జరిగి తీరుతుంది. అలాగే సంపద పెరుగుతుంది. అలాగే అన్ని రకాలైన వనరులూ అందుబాటులోకి వస్తాయి. దాంతో సీఎం గా ఉన్న వారికి చాలా కష్టాలు తప్పి గతంలో ఎన్నడూ లేని విధంగా పేరు ప్రఖ్యాతులు వస్తాయని విశ్లేషణలు ఉన్నాయి. ఈ అయిదేళ్లలో జరిగేది ఏంటి అన్నది తీసుకుంటే ఆరు నూరు అయినా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి గ్యారంటీగా అవుతుంది.ఆ క్రెడిట్ అధికారంలో ఉన్న పార్టీకి సీఎంకే నేరుగా వస్తుంది. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే ఆ రాజకీయ ప్రభావం అయిదారు జిల్లాల మీద ఉంటుంది. అది ఒక పెద్ద ఓటు బ్యాంక్ గా ఆ పార్టీకి 2029 ఎన్నికల్లో మారుతుంది. ఇక రాజధాని సమస్య కూడా ఒక కొలిక్కి వస్తుంది. వైసీపీ గెలిస్తే విశాఖను పాలనా రాజధానిగా చేసుకుని పాలిస్తుంది. గ్రోత్ ఇంజన్ గా మార్చేందుకు చూస్తుంది.ఇక టీడీపీ అధికారంలోకి వస్తే అమరావతినే రాజధానిగా ప్రకటించి తన వంతుగా అభివృద్ధి చేయడానికి వీలు ఉంటుంది. ఇక విభజన హామీలు పదేళ్ళలో పెద్దగా అమలు కాలేదు. రానున్న అయిదేళ్ల కాలంలో అవి పూర్తి స్థాయిలో అయ్యే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. అలాగే ఉమ్మడి ఆస్తుల విభజన అదే విధంగా ఏపీకి రావాల్సిన నిధులు అన్నింటికీ పరిష్కారం దొరుకుతుంది అని అంటున్నారు.ఇక పారిశ్రామికంగా కూడా రానున్న అయిదేళ్లలో ఏపీ ముందడుగు వేసే చాన్స్ ఉంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి అయితే కచ్చితంగా ఏపీ ప్రతిష్ట పెరుగుతుంది. దానిని ఆనుకుని కూడా ప్రగతి సాగుతుంది. అలాగే పోర్టులు ఫిషింగ్ హార్బర్ల పూర్తితో పాటు పదిహేడు మెడికల్ కాలేజీలు కూడా ప్రారంభానికి నోచుకుంటాయి.సంపద సృష్టి కూడా జరిగే అవకాశం ఉంది. ఏపీ రాజధాని ఎక్కడ అన్న దానిని బట్టి దానిని అల్లుకుని అభివృద్ధి ఉంటుంది. అలగే దాంతో పాటే ఆదాయాలు పెరుగుతాయి. ఇవన్నీ రానున్న అయిదేళ్లలో జరిగేవే అని చెప్పవచ్చు. ఇది పాలనాపరంగా ఏ ప్రభుత్వం ఉన్నా జరిగే కార్యక్రమాలు ఆ విధంగా పాలకులకు వచ్చే ఘనతలుగా చెప్పుకోవాలి.ఇక రాజకీయ లాభాలు చూస్తే 2026 నాటికి అసెంబ్లీ లోక్ సభ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరగనుంది. దాంతో ఏపీలో ఉన్న 175 అసెంబ్లీ సీట్లు కాస్తా 225గా మారుతాయి.




## వేసవి విజ్ఞాన శిబిరంలో క్యారమ్ బోర్డు ఆట మీద శిక్షణ

**విజయవాడ, మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ రోజు బందర్ రోడ్, విజయవాడ లో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా క్యారమ్ బోర్డు శిక్షణ ఇవ్వటం జరిగింది. క్యారమ్ అనేది భారతీయ మూలానికి చెందిన ఒక టేబుల్ టాప్ గేమ్, దీనిలో



ప్లేయర్‌లు డిస్క్‌లను ఫ్లిక్ చేసి, వాటిని బోర్డు మూలలకు పడేయడానికి ప్రయత్నిస్తారు. దక్షిణాసియాలో, అనేక క్లబ్‌లు మరియు కేఫ్‌లు సాధారణ టోర్నమెంట్‌లను నిర్వహిస్తాయి. క్యారమ్ సాధారణంగా పిల్లలతో సహా కుటుంబాలు మరియు సామాజిక కార్యక్రమాలలో ఆడతారు. వివిధ ప్రాంతాలలో వేర్వేరు ప్రమాణాలు మరియు నియమాలు ఉన్నాయి.ఆట సాధారణంగా ప్లైవుడ్‌తో తయారు చేసిన చతురస్రాకారపు పలకపై, ప్రతి మూలలో ఒక జేబుతో ఆడతారు. ఇంటర్నేషనల్ క్యారమ్ ఫెడరేషన్ ప్రకారం, చతురస్రాకారంలో ప్లేయింగ్ ఉపరితలం ఖచ్చితంగా 73.5 మరియు 74 సెంటీమీటర్ల (28.9 మరియు 29.1 అంగుళాలు) మధ్య ఉండాలి, అంచులు చెక్కతో చేసిన బంపర్‌లతో చుట్టబడి ఉండాలి మరియు ప్రతి జేబు దిగువ భాగం నెట్ సామర్థ్యంతో కప్పబడి ఉండాలి. కనీసం 10 క్యారమ్ ముక్కలను కలిగి ఉండాలని తెలిపారు.అనంతరం శిక్షణ ఇచ్చి సాధన చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యార్దులు, పాఠకులు, గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో అధ్యాత్మిక ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావు





**విజయవాడ పశ్చిమ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్దానము, ఇంద్రకీలాద్రి పై శనివారం శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయమునకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మరియు కుటుంబసభ్యులు విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు గారు మంగళ వాయిద్యముల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం కల్పించారు.అనంతరం వీరికి ఆలయ ప్రధానార్చకులు మరియు వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, కార్యనిర్వహణాధికారి వారు శ్రీ అమ్మవారి ప్రసాదములు, పండ్లు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు.'శ్రీ కనకదుర్గ వైభవం' పుస్తకమును గురించి ఈవో చాగంటి వారికి వివరించారు.అనంతరం వీరు శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయమును మరియు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల ఆలయమును దర్శించుకున్నారు.

## అక్రమ తెల్లరాయి తరలింపును అడ్డుకున్న జిల్లా మైనింగ్ శాఖ



**చేజర్ల మే 25 (వార్తాప్రభ)** మండలంలోని మైపాటి వారి కండిక గ్రామంలో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా తెల్లరాయి తవ్వి తరలిస్తుండడంతో గ్రామస్తుల సమాచారంతో మండల రెవెన్యూ అధికారులు జిల్లా మైనింగ్ మరియు జియాలజిస్ట్ అధికారులు మరియు వారి సిబ్బంది శనివారం తనిఖీలు చేపట్టారు మైపాటి వారి కంటికి గ్రామంలో తెల్లరాయి అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి అక్కడ అధికారులు తనిఖీలు చేపట్టగా లారీ అధిక లోడుతో తెల్లరాయితో నేలలో దిగబడి ఉండటంతో అధికారులు ఆ లారీని సీజ్ చేస్తున్నట్లు మరియు స్థానిక పోలీస్ స్టేషన్ లో పొందుపరుస్తున్నట్లు అలాగే అక్రమ తవ్వకాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ తెల్లరాయి అక్రమ రవాణా సమాచారం అందుకున్న వెంటనే మండల రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ సుమతి స్థానిక వీఆర్వో పెంచలయ్య ముందుగా అక్కడికి చేరుకుని సంబంధిత మైనింగ్ శాఖ వారికి సమాచారం అందించడంతో వారు చర్యలు చేపట్టారు.

# విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యం ప్రతిబింబించేలా క్యాంపస్ ప్లేస్ మెంట్ లు

- సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి
- రాష్ట్రంలోని పాలిటెక్నిక్ లలో ఘనంగా జాబ్ ఎచీవర్స్ డే
- ఉపాధితో పాటు ఉన్నత చదువులు కూడా సుసాధ్యమే
- 2023-24 విద్యా సంవత్సరంలో 12,000 మందికి ఉపాధి
- జాబ్ మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సిలబస్ మార్పులు






**విజయవాడ, మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యంపై పరిశ్రమల విశ్వాసాన్ని ప్రతిబింబించేలా క్యాంపస్ ప్లేస్ మెంట్ లు ఉన్నాయని సాంకతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించటమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సాంకేతిక పాలిటెక్నక్ లలో శనివారం జాబ్ ఎచీవర్స్ డే ను నిర్వహించారు. విజయవాడ పాలిటెక్నిక్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నాగరాణి మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన వారిలో 12,000 మంది విద్యార్థులు వివిధ ప్రముఖ సంస్థలలో క్యాంపస్ ప్లేస్ మెంట్లు సాధించారన్నారు. పాలిటెక్నిక్ విద్యార్దులు అంది వచ్చిన ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉ ద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు పూర్తి చేయవచ్చని, అందుకు అయా సంస్థలే అవకాశాలు కల్పిస్తున్నాయని వివరించారు. సాంకేతిక విద్యా శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి విభాగం ఈ విషయంలో మెరుగైన పనితీరును ప్రదర్శించిందన్నారు. వివిధ సంస్థలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ విద్యార్దులు అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రణాళిక అమలు చేసామన్నారు. టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, థాట్‌వర్క్స్, మెఘా ఇంజనీరింగ్, జిఇ ఏరోస్పేస్, మోస్ చిప్, సుజ్లాన్, అమరరాజా, అర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పన్ స్టీల్, ఎఫ్‌ట్రానిక్స్, మేధా సర్వో, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, షాపూర్జీ పల్లంజీ, అల్ఫాజ్ లఫల్‌స్కీ, ట్రావల్‌కి, ట్రావల్ ప్రాజెక్ట్, రాయల్ ఎన్‌ఫీల్డ్, వీల్స్ ఇండియా, స్మార్ట్‌డివి టెక్నాలజీస్, నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, హెచ్‌ఎల్ మాండో ఆనంద్ ఇండియా వంటి ప్రధాన సంస్థలలో ఉపాధి చూపామని నాగరాణి స్పష్టంచేసారు. క్యాంపస్ ప్లేస్ మెంట్ ల ద్వారా నియామకమైన విద్యార్థుల జీత భత్యాలు కూడా గణనీయంగా ఉన్నాయని, అనేక మంది విద్యార్థులు 8 లక్షల వార్షిక వేతనం ఆఫర్‌లను అందుకున్నారని, సగటు జీతం ప్యాకేజీ కూడా 3 లక్షలు ఉందని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు అద్భుతమైన ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడానికి సాంకతిక విద్యా శాఖ కట్టుబడి ఉందన్నారు. నిరంతరం అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్ డిమాండ్‌లను తీర్చేలా వారిని సన్నద్ధం చేస్తున్నామని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంకతిక విద్యా శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎంఎవి రామకృష్ణ, లోకేష్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ వెంకట్రావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయసారధి, కళాశాల టిపిఓ డాక్టర్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాకినాడ ఆంధ్రా పాలిటెక్నక్ లో జరిగిన కార్యక్రమంలో సాంకతిక విద్యా, శిక్షణా మండలి కార్యదర్శి రమణబాబు పాల్గొన్నారు.

# జిల్లాలో విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, ఫుట్ పెట్రోలింగ్ లు మరియు వాహన తనిఖీలు.



**విజయవాడ పశ్చిమ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాల మేరకు డిప్యూటి పోలీస్ కమీషనర్ల పర్యవేక్షణలో ఆయా డివిజన్ల ఏ.సి.పి.ల ఆధ్వర్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్, వాహన తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్, రూట్ మార్చ్ లు మరియు ఫ్లాగ్ మార్చ్ లను శనివారం నిర్వహించారు. స్థానిక ప్రజలు ఎటువంటి అపోహలకు గురికాకుండా మేమున్నాం అని భరోసా ఇచ్చేవిధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎన్నికలు ముగిసిన అనంతరం జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, మధ్యం, మందు గుండు సామగ్రి అక్రమ నిల్వలపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగందని, ఎన్నికల ప్రక్రియలో బాగంగా ఓట్ల లెక్కింపు రోజు మరియు ఫలితాల అనంతరం ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, కేసులలో ఇన్వాల్వ్ అవ్వకూడదని, ఎన్నికల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, కేసులలో ఇన్వాల్వ్ అయిన, ఎక్కడో ఏదో జరిగిందని వచ్చిన అపోహాలను పరిగణలోనికి తీసుకుని ఎటువంటి అల్లర్లు, గొడవలు, ఇతర సమస్యలు సృష్టించిన లేదా ప్రేరేపించిన అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ తెలియజేశారు. ఈ నెల 23. తేదీన తిరువూరు సబ్ డివిజన్ పరిదిలోని ఏ.కొండూరు గ్రామంలో 24 తేదీన పశ్చిమ డివిజన్ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వై.ఎస్.ఆర్.కాలనీ ఏరియా, మరియు రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ పరిదిలోని రుద్రవరం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి 950 ఇళ్ళను, 6500 మందిని తనిఖీ చేసి వారిలో 76 మంది అనుమానితులను ఐరిష్ ద్వారా చెక్ చేయగా పాత కేసులు ఉన్న ఐదుగురు వ్యక్తులను గుర్తించడం జరిగిందని సి పి తెలిపారు. అలాగే 250 మోటారు సైకిళ్ళను చెక్ చేసి సరైన రికార్డ్స్ లేని 62మోటారు సైకిల్ లను, మూడు ఆటోలను సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో మొత్తం 19 ప్రదేశాలలో ఫ్లాగ్/ రూట్ మార్చ్ లు మరియు ఫుట్ పెట్రోలింగ్ లను నిర్వహించి అనుమానితులు అదుపులోనికి తీసుకుని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎన్నికల నియమావళి ని అతిక్రమించి లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ చేయు 33 మందిని మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి వద్ద బైండోవర్ చేయడం జరుగుతోంది. గత చరిత్ర కలిగిన వారిపై, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, విద్వేషాలు రెచ్చగొడుతూ, ఎన్నికలలో ఘర్షణలకు పాల్పడిన వారిని, నేరాలు చేసిన వారిని గుర్తించిన వారిలో మరో 54 మందిపై (శాంతిభద్రతల) సస్పెక్ట్ షీట్స్ తెరచి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరిగుతుంది. ఇప్పటి వరకు ఇద్దరు వ్యక్తులపై పి.డి.యాక్ట్ లు, ఒక వ్యక్తిపై నగర బహిష్కరణ, 23 మందిపై రౌడీ షీట్లు, 103 మందిపై (శాంతిభద్రతల) సస్పెక్ట్ షీట్స్ మొత్తం 129 మందిపై షీట్లను తెరవడం జరిగింది. అదే క్రమంలో షాప్స్ యజమానులకు మరియు సామాన్య ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని పోలీసులు వివరించారు.



# విద్యార్థులు అందరూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- గ్లోబల్ స్టార్ సంస్థ మేనేజర్ ప్రవల్లిక




**విజయవాడ పశ్చిమ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు అందరూ పారిశ్రామికరంగానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే చక్కని ఉపాధి అవకాశాలను పొందుతారని గ్లోబల్ స్టార్ సంస్థ మేనేజర్ ప్రవలిక అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్లేస్‌మెంట్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గ్లోబల్ స్టార్ సంస్థ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో పలు సంస్థలకు తొలి దశలో 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డ్రైవ్‌ను ప్రారంభించిన ప్రవలిక మాట్లాడుతూ విద్యార్థులు తమతమ కోర్సులకు సంబంధించిన విజ్ఞానంతో పాటుగా తమతమ రంగాల్లో చోటు చేసుకుంటున్న మార్పులను, ప్రపంచ వ్యాపితంగా చోటు చేసుకుంటున్న నూతన అంశాలపై పట్టు సాధించాలన్నారు. విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే అనుకున్న విజయాలను సాధిస్తారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# కన్నుల పండుగల శ్రీవారి కల్యాణోత్సవం



**రాయదుర్గం మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాయదుర్గం పట్టణం కోటలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శ్రీనివాసుడి కళ్యాణోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. విశేషంగా బాలికతో స్వామివారికి కళ్యాణం జరిపించడం కొన్నేళ్లుగా వస్తున్న సాంప్రదాయం. బాలికతో శ్రీవారికి కళ్యాణాన్ని చూడడానికి స్థానిక ప్రజలే కాకుండా ఇతర ప్రదేశం నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తన్మయత్వం పొందారు.

# ఏపీలో ప్రధాన పార్టీలకు కొత్త టెన్షన్.. కౌంటింగ్ వ్యూహాలకు పదును

**అమరావతి మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏడు దశల్లో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక ఎన్నికలతో పాటు కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో ఎంపీ ఎన్నికలు.. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం లోక్ సభ.. శాసన సభ ఎన్నికలు జరిగాయి. మే 13న కీలకమైన పోలింగ్ పూర్తి అయ్యింది. గతంతో పోలిస్తే పెద్ద ఎత్తున పోల్ జరిగిన నేపథ్యంలో తుది ఫలితంపై ప్రధాన పార్టీలు విశ్వాసంతో ఉన్నాయి. ఫలితం తమకు అనుకూలంగా వస్తుందని అంచనా వేస్తున్నాయి. దీంతో.. ఎవరికి వారు ఆశాభావంతో ఉంటున్నారు. జూన్ 4న కీలకమైన కౌంటింగ్ తో ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది. ఇప్పటివరకు జరిగింది ఒక ఎత్తు.. చివర్లో జరిగే కౌంటింగ్ మరో ఎత్తు అన్న సంగతి తెలిసిందే. కౌంటింగ్ వేళ అప్రమత్తంగా ఉండని పక్షంలో ఫలితాలు తారుమారు చేస్తారన్న అనుమానాన్ని ప్రధాన పార్టీలు వ్యక్తం చేస్తున్నాయి. దీంతో.. కౌంటింగ్ కోసం కొత్త కసరత్తు మొదలు పెట్టారు. దీంతో పార్టీలకు కౌంటింగ్ టెన్షన్



మొదలైంది. పోలింగ్ కు కౌంటింగ్ కు మధ్య దాదాపు మూడు వారాల దూరం ఉండటంతో కాస్తంత నిదానించిన పార్టీలు.. నేతలు ఇప్పుడు మళ్లీ అలెర్టు అవుతున్నారు. పోలింగ్ వేళ తాము అమలు చేయాలని భావించిన వ్యూహాలు ఎంతమేర అమలు చేశామన్న దానిపై సమీక్షలు జరుపుకుంటూ.. కౌంటింగ్ రోజు అనుసరించాల్సిన విధానాలు ఏమిటన్న దానిపై సుదీర్ఘంగా చర్చలు జరుపుతున్నారు. పోలింగ్ వేళ ఏపీలోని పలు జిల్లాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలింగ్ పూర్తి అయిన తర్వాత కొన్ని జిల్లాల్లో హింసాత్మక చర్యలు చోటు చేసుకోవటం తెలిసిందే. ఈ నేపథ్యంలో కౌంటింగ్ కీలకంగా మారింది. ఎన్నిలక పలితాల్ని డిసైడ్ చూసే కౌంటింగ్ వేళ.. నియమించుకునే ఏజెంట్లు ఏ తీరులో వ్యవహరించాలన్న దానిపై పార్టీలు దిశానిర్దేశం చేస్తున్నాయి. ఎలాంటి పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి? ఎలా రియాక్టు కావాలి? అన్న దానిపై ఎత్తుగడలను సిద్ధం చేసుకుంటున్న పార్టీలు అందుకు తగ్గట్లుగా తమ సైన్యాన్ని సిద్ధం చేస్తున్నాయి. ఇంతకాలం పోలింగ్ టెన్షన్ లో ఉన్న నేతలు.. అభ్యర్థులు.. మద్దతుదారులు ఇప్పుడు కౌంటింగ్ అటెన్షన్ కు వచ్చేసినట్లుగా చెబుతున్నారు. ఈసారి ఎన్నికలు హోరాహోరీగా జరిగిన నేపథ్యంలో తక్కువ మెజార్టీలతో గెలుపు ఓటములు డిసైడ్ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో.. కౌంటింగ్ కీలకంగా మారనుంది. పోలింగ్ పూర్తి అయిన రెండు.. మూడు రోజులకే పలువురు అభ్యర్థులు విహారయాత్రలకు వెళ్లటం తెలిసిందే. అధినేతలు సైతం విదేశీ టూర్లకు వెళ్లారు. కౌంటింగ్ కు సమయం ముంచుకొస్తున్న నేపథ్యంలో క్యాడర్ ను సమాయుత్తం చేసుకోవటం కూడా నేతలు రంగంలోకి దిగారు. బయట ప్రాంతాల్లో ఉన్న వారిని కౌంటింగ్ కు ఒకట్రెండు రోజుల ముందే రావాలని కోరుతున్నారు.

# కుమ్మరికుంట్ల దాడి ఘటనలో ఆరుగురు పై కేసు నమోదు



**దంతాలపల్లి మే 25 (వార్తా ప్రభ):** మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామంలో భూ వివాదంలో ముగ్గురిపై దాడి చేసిన ఘటనలో ఆరుగురు పై కేసు నమోదయినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 16న భూ వివాదంలో కారుపోతుల వెంకటమ్మ, కారుపోతుల కృష్ణయ్య కారుపోతుల నరసయ్యలపై దాడి చేసిన కారుపోతుల సోమయ్య, కారుపోతుల భద్రమ్మ, నందారపు సునీత, అయిత కొండలయ్య మోర బిక్షం, నందారపు వెంకన్న లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# రైలులో గుర్తు తెలియని మృతదేహం



**హిందూపురం మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హిందూపురం రైల్వే స్టేషన్లో ఆగి ఉన్న రైలులో మృతదేహాన్ని శనివారం పోలీసులు గుర్తించారు. ఓ బోగీలో వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని మొదట ప్రయాణికులు గమనించి రైల్వే స్టేషన్ సిబ్బందికి సమాచారం రావడంతో అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగాకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సాధారణ మరణమా? లేక ఏదైనా ఇతర కారణమా అనేది దర్యాప్తులో తేడాల్సి ఉంది.

# సరైన అవగాహన, సమగ్ర కార్యాచరణతో ఓట్ల లెక్కింపు

- కౌంటింగ్ ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలి
- పూర్తిస్థాయి సన్నద్ధతతో విజయవంతంగా లెక్కింపు ప్రక్రియ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు






**విజయవాడ పశ్చిమ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అధికారులు, సిబ్బంది సరైన అవగాహన, సమగ్ర కార్యాచరణతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని.. కౌంటింగ్ ప్రతిదశలోనూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్‌వో పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్, విజయవాడ సెంట్రల్ ఆర్‌వో స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి కౌంటింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, రో ఇన్‌ఛార్జ్‌లు, సీలింగ్ ఇన్‌ఛార్జ్‌లు, ఫారం-20 ఇన్‌ఛార్జ్‌లు తదితరులు హాజరైన ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు.. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలో నమోదైన ఓట్ల లెక్కింపునకు సంబంధించి ప్రతి దశనూ క్షుణ్ణంగా వివరించారు. ప్రాక్టికల్ విధానంలో ప్రతి అంశాన్నీ తెలియజెప్పారు. వివిధ దశల్లో ఎదురయ్యే సమస్యలు, వాటిని పరిష్కరించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నోవా, నిమ్రా కళాశాలల్లోని కౌంటింగ్ కేంద్రాల్లో జూన్ 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని.. అధికారులు, సిబ్బంది ఉదయం 6 గంటలకల్లా రిపోర్ట్ చేయాలని సూచించారు. సరైన ప్రణాళికతో సన్నద్ధత, సమన్వయంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా సాగుతుందని పేర్కొన్నారు. కౌంటింగ్ హాల్‌లో అధికారులు, సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో రో ఇన్‌ఛార్జ్‌ల పాత్ర కీలకమన్నారు. డేటాను సరైన విధంగా పట్టిక రూపంలో పొందుపరచడంలోనూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రౌండ్ల వారీగా ఫలితాల వెల్లడికి ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఆర్‌వో బీహెచ్ భవానీ శంకర్, తిరువూరు ఆర్‌వో కె.మాధవి, నందిగామ ఆర్‌వో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్‌వో జి.వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు, ఎన్నికల సిబ్బంది నోడల్ అధికారి ఎం.రజనీ కుమారి, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి ఎన్‌వీ శివప్రసాద్‌యాదవ్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిక్కోలు దాసన్న సంగతేంటో ?

**అమరావతి మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జగన్ కి అత్యంత ఇష్టుడు అయిన సిక్కోలు వైసీపీ జిల్లా ప్రెసిడెంట్ మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ కి ఈసారి రాజకీయ జాతకం కలసి వచ్చిందా లేదా అన్నది అనుచరులను టెన్షన్ పెడుతోంది. నరసన్న పేటలో 2004 నుంచి రాజకీయ ప్రస్థానం మొదలెట్టి ఇప్పటికి నాలుగు సార్లు గెలిచి ఒకసారి ఓడిన ధర్మనా క్రిష్ణ దాస్ అలియాస్



దాసన్నకు ఈ ఎన్నికలు ముచ్చెమటలు పోయించాయని అంటున్నారు.పోలింగ్ అనంతర సరళి చూస్తే ఆయన ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి భగ్గు రమణమూర్తి గట్టి పోటీ ఇచ్చారు అని అర్థం అవుతోందిట. ఆయన 2014లో ఒకసారి క్రిష్ణ దాస్ మీద గెలిచారు. తిరిగి 2019లో ఓటమి పాలు అయ్యారు. ఈసారి గెలిచి తీరాలని పట్టుదల మీద ఉన్నారు.ఆయనకు కింజరాపు కుటుంబం నుంచి పూర్తి మద్దతు దక్కించింది. ఈసారి లోపాయికారీ వ్యవహారాలు ఏమీ లేకుడా సైకిల్ ని గెలిపించుకోవాలని గట్టిగానే కింజరాపు కుటుంబం బిగించింది అని అంటున్నారు. దాంతో పాటు వైసీపీలో వర్గ పోరు కూడా తోడు అయి దాసన్న ఇబ్బందిలో పడ్డారు అని అంటున్నారు.ఆయన వ్యతిరేక వర్గం టీడీపీలో చేరడంతో బలం అక్కడ పెరిగింది. ఇక ధర్మాన కుటుంబానికే ఎపుడూ టికెట్ ఇవ్వడం పట్ల వైసీపీలో ఉన్న వ్యతిరేకతను కూడా టీడీపీ సొమ్ము చేసుకుందని అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారీ పోలింగ్ అయితే సాగింది. ఈ పోలింగ్ అంతా తమకు అనుకూలం అని రెండు పార్టీలు చెబుతున్నా వైసీపీలో అయితే కొంత చర్చ సాగుతోంది.తక్కువ ఓట్లతో అయినా దాసన్న బయటపడతారు అని వైసీపీలో అంటున్నారు. ఈసారి గెలవకపోతే రాజకీయంగా కూడా దాసన్నకు ఇబ్బంది అవుతుంది అని అంటున్నారు. నిజానికి తన కుమారుడు జెడ్పీటీసీ అయిన క్రిష్ణ చైతన్యకు టికెట్ ఇప్పించుకోవాలని ఆయన చూశారు. కానీ జగన్ ఆదేశంతో పోటీ పడ్డారు ఈసారి గెలిస్తే 2029 నాటికి కుమారుడి రాజకీయ వారసత్వం గట్టి పడుతుంది అన్నది ఆయన ఆలోచన.మొత్తానికి పోలింగ్ ముగిసింది. రిజల్ట్ కి టైం ఉంది. ఈ నేపథ్యం లో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఎక్కువగా దాసన్న పాల్గొంటున్నారు. దేవుడి మీదనే భారం వేసినట్లుగా వైసీపీ నేతలు చెబుతున్నారు. మరి సిక్కోలులో ఆసక్తి రేపే హాట్ సీట్లలో నరసన్నపేట ఒకటిగా నిలుస్తోంది. ఈసారి టీడీపీని గెలిపించుకుంటే 2029లో తాను స్వయంగా పోటీకి దిగాలని సిక్కోలు టీడీపీ ఎంపీ అభ్యర్థి కింజరాపు రమ్మోహన్ నాయుడు చూస్తున్నారు. అందుకే ఆయన పట్టుదలగా ఇదే సీటు మీద పనిచేశారు అని అంటున్నారు. చూడాలి మరి రిజల్ట్ ఎలా ఉంటుందో.

# 2024-2025 స్కూల్స్ విద్యా సంవత్సరం క్యాలెండర్ విడుదల..

**హైదరాబాద్ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024–25 విద్యాసంవత్స రానికి సంబంధించిన క్యాలెండర్‌ను శనివారం విడుదల చేసింది. ఈ ఏడాది జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. 2025, ఏప్రిల్ 23వ తేదీ వరకు పాఠశా లలు కొనసాగనున్నాయి. 2025 ఫిబ్రవరి 28వ తేదీ లోపు పదో తరగతి ప్రి ఫైనల్ పరీక్షలు నిర్వహించను న్నారు. 2025 మార్చిలో పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు.అక్టోబర్ 2 నుంచి 14వ తేదీ వరకు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుంచి 17వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగనున్నాయి

# 30వ తేదీ నాటికి ఏజెంట్లను నియమించుకోవాలి

**గుంటూరు,మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూన్ 4వ తేదీన పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని పోటీలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోపు తమ ఏజెంట్ల వివరాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎం .వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.గుంటూరు పార్లమెంట్ కౌంటింగ్ కు సంబంధించి ఏఎన్ యూలో అసెంబ్లీ కౌంటింగ్ హాలులోనే ఏర్పాటు చేశా మన్నారు. పోస్టల్ బ్యాలెట్, ఈటీపీబీఎస్ ఓట్ల లెక్కింపునకు సెంట్రల్ బ్లాక్ లో 14 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు టేబుల్ కు ఒకరి చొప్పున ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపారు. వివరాలు అందిస్తే గుర్తింపు కార్డు అందజేస్తామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థితోపాటు ఒక ముఖ్య ఏజెంట్ నియోజకవర్గాల్లో జరుగుతున్న పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్ ను పరిశీలించుకునే అవకాశముంటుందని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 4వ తేదీ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభిస్తామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ కౌంటింగ్ పూర్తికాగానే ఆర్వో టేబుల్స్ వద్ద ప్రదర్శిస్తారన్నారు. గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తామన్నారు. సెల్ఫోన్ నిషేధమని, పెన్ను, పేపరు తీసుకు రావచ్చని తెలిపారు. కౌంటింగ్ హాలుకు 100 మీటర్ల దూరంలోనే వాహనాలను అనుమతి స్తామన్నారు.

# పోలీసు హెడ్ క్వార్టర్స్ విభాగాల నిర్వహణను పరిశీలించిన ఎస్పీ

**అనంతపురం మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనంతపురం పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నిర్వహిస్తున్న వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ గౌతమిశాలి శనివారం సందర్శించారు. ఆయా విభాగాల నిర్వహణ ఎలా కొనసాగుతుందో అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచి, ఐ. టి కోర్ టీం, డీసీఆర్బీ, డిపిఓలోని వివిధ విభాగాలు మరియు ఎలెక్షన్ సెల్, పోలీస్ కంట్రోల్ రూం, ఈ సర్వేలెన్స్, సైబర్ సెల్, డయల్ 100 విభాగాలను జిల్లా ఎస్పీ సందర్శించారు.



# నిత్యం కార్మికుల పక్షాన ఉంటూ అన్యాయం జరిగిన కార్మికులకు న్యాయం చేస్తున్నా

### –బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కుత్బుల్లాపూర్ మే 25 (వార్తాప్రభ)**: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని "శ్రీ అంజని మ్యాన్ పవర్ లేబర్ కాంట్రాక్టర్ డెవలప్మెంట్ ఇండస్ట్రియల్" గ్లాస్ కంపెనీ లో గత కొంతకాలంగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. కంపెనీ యొక్క యజమాన్యం నిర్లక్ష్యంతో కాంటాక్ట్ కి కార్మికుల ప్రతి నెల వేతనం రాకుండా యజమాన్యం నిర్లక్ష్యం చేసింది. అయినా కాంట్రాక్ట్ రావాల్సిన బిల్లు ఇవ్వకుండా అక్కడ పని చేస్తున్న కార్మికులు చాలా ఇబ్బంది పడ్డారు. ఆ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు మార్చ్, ఏప్రిల్, మే,మూడు నెలల వేతనం రావాల్సి ఉండగా కాంట్రాక్ట్ కి బిల్లు ఇవ్వకుండా కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయడంతో కాంట్రాక్ట్ కార్మికులు ప్రతి నెల వారికి రావాల్సిన వేతనం ఇవ్వకుండా ఆపారని కంపెనీ లో పని మానేశారు. ఆ తర్వాత మూడు నెలల వేత్తనం రావాల్సిన పదిమంది కార్మికులు తమకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తోటి కార్మికులతో తెలుసుకొని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లారు. ఆ కార్మికులకు జరిగిన అన్యాయం గురించి ఆయన కు విన్నవించారు. వెంటనే స్పందించిన రవి సింగ్ హుటా హుటిన కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్టుకు రావలసిన మూడు నెలల బిల్లును, కార్మికులకు రావాల్సిన మూడు నెలల వేత్తనం 2 లక్షల 12000 ఇప్పించారు. కార్మికులు మాట్లాడుతూ తమ కు న్యాయం చేసిన రవి సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, సుదర్శన్, జగన్, ప్రేమ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పల్లె ప్రకృతి వనం పనుల్లో ఉపాధిహామీ కూలీలు

- రైతు చేలో చేయాల్సిన పనిని
- పంచాయతీలో చేయించుకుంటున్న వైనం
- సమాచారం ఇవ్వని పంచాయతీ సెక్రటరీ
- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపిడిఓ




**భద్రాద్రి కొత్తగూడెం మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ మండలం ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు కళ్ళ ముందు కనపడుతున్న అధికారులు ఎం చేయలేని దుస్థితి నెలకొంది. రైతు చేలో పనిని పంచాయతీలో చేయించుకుంటున్న వైనం ఉపాధిహామీ పనులు చేయాల్సిన కూలీలు పంచాయతీ పల్లె ప్రకృతి వనంలో పనులు చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మండల పరిపాలన అధికారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లకుండా పంచాయతీ కార్యదర్శితో కలసి టి ఏ, మెట్ ఎందుకు దాచిపెట్టారన్నది పెద్ద ప్రశ్నగా మారింది. టి ఏ, మెట్ తన కింద పనులు చేస్తున్నట్లు రాసుకుని కూలిలతో పంచాయతీ పనులు చేపిస్తు సెక్రటరీతో కలసి అక్రమాలకు పాల్పడ్డారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై ఎంపిడిఓ పంచాయతి కార్యదర్శి ని ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానం ఇవ్వడంతో ఎంపీడిఓ సెక్రటరీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఉపాధి హామీ అక్రమాలు జరుగుతున్నా అవి అధికారుల దృష్టికి రావడం లేదన్నది ఈ విషయం ద్వారా స్పష్టంగా అర్థం అవుతుంది. వచ్చిన లాభాన్ని తలా ఇంత పంచుకుంటున్నారా అంటున్న ప్రజలు

# బక్రీద్ సందర్భంగా మౌలిక సదుపాయాలు కల్పించండి

### –శాసనసభ్యులు గాంధీకి ముస్లిం నాయకుల వినతి

**శేరిలింగంపల్లి,మే 25 (వార్తాప్రభ)**:మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ ఈద్గా కమిటీ సభ్యులు రాబోయే బక్రీద్ పర్వదినం సందర్భంగా మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్గా లో అన్ని రకాల మౌలికవసతులు కల్పిస్తామని, ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని,భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేసుకోవడానికి వీలుగా అన్ని రకాల మౌళికవసతులు కల్పిస్తూ,ప్రశాంత వాతావరణం కలిపిస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని,బక్రీద్ పండుగను చక్కటి వాతావరణంలో చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు సయ్యద్ అహ్మద్,ఖాసీం,సలీం, షోయబ్,లుక్మన్,రషీద్, అంజద్,పూర్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# జిమ్ సెంటర్ సర్వీస్ రిక్వైర్మెంట్ పై ప్రజల్లో బీఐఎస్ అవగాహన




**విజయవాడ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: పరిశ్రమ ప్రయోజనాల కోసం 'ఐ ఎన్ 18655:2024 జిమ్ సెంటర్ సర్వీస్ రిక్వైర్మెంట్ అనే స్టాండర్డ్ లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్చా–కార్యక్రమాలను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బీఐఎస్) నిర్వహిస్తోందని ఆ సంస్థ పరిశోధకులు, రాష్ట్ర డిప్యూటీ డ్కెరెక్టర్ డి.వివేక్ వర్ధన్ చెప్పారు. విజయవాడ బీఐఎస్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వస్తువుల ప్రామాణీకరణ, మార్కింగ్, నాణ్యత ధృవీకరణ (ఐఎస్ఐ మార్క్) కార్యకలాపాల సామరస్య అభివృద్ధి కోసం వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో బీఐఎస్ చట్టం 2016 ప్రకారం స్థాపించినట్లు ఆయన గుర్తుచేశారు. దీనిని ప్రతి నెలా ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తామన్నారు. నూతన ప్రమాణాలను ప్రారంభించడం, పారిశ్రామిక, వర్తకానికి పంచుకోవడానికి ఉద్దేశించబడినదని తెలిపారు.హైబ్రిడ్ (భౌతిక, ఆన్లైన్) మోడ్‌లో నిర్వహించిన ఐ ఎస్ 18655:2024 జిమ్ సెంటర్ సర్వీస్ రిక్వైర్మెంట్ అనే స్టాండర్డ్ లో ప్రజలకులి కొత్త మార్క్ ...తో ముందుగా జిమ్ సెంటర్ సర్వీస్ రిక్వైర్మెంట్ లో క్వాలిటీపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు జిమ్ సేవల కనీస అవసరాలు , జిమ్ ట్రైన్ యొక్క సామర్థ్యం, వ్యాయామశాల భద్రత అత్యవసర కార్యచరణ మరియు అత్యవసర ప్రణాళికలతో నిర్దేశిస్తూ, నాణ్యమైన పరికరాల వాడకాలపై భద్రత కోసం బిఐఎస్ యొక్క కార్యకలాపాలకు గురించి వివరించారు, ఈ కార్యక్రమం హాజరైన ప్రముఖ జిమ్ సెంటర్ నిర్వాహకులు శిక్షణ ప్రతినిధులు బిఐఎస్ గూర్చి తెలుసుకొని ప్రోగ్రామ్ నుండి ప్రయోజనం పొందిన వారిలో దేశంలో అనేకులు ఉన్నారు అని అన్నారు. కార్యక్రమంలో దాదాపు 15 మంది హాజరయ్యారు. వినియోగదారుల రక్షణ, భద్రత కోసం బీఐఎస్ కార్యకలాపాలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.వినియోగదారులకు ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడం, ఎగుమతులు, దిగుమతుల ప్రత్యామ్నాయాన్ని ప్రోత్సహించేందుకుగాను బీఐఎస్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ స్టాండర్డ్ యొక్క మెంబర్ సెక్రటరీ ఉదమ్ సింగ్, బీఐఎస్ రాష్ట్ర కార్యాలయ డిప్యూటీ డ్కెరెక్టర్ డి వివేక్ వర్ధన్ రెడ్డి, అధికారులు భవన్నారాయణ, కృష్ణ వీర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాళ్లపాక అన్నమాచార్య జయంతి





**శేరిలింగంపల్లి,మే 25 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో శ్రీ సాయి శృతి మ్యూజిక్ అకాడమీ వసుధ మూర్తి తాళ్ళపాక అన్నమాచార్య జయంతి ని ఎంతో ఘనంగా నిర్వహించారు.అన్నయ్య సంకీర్తనలపై "సంకీర్త్నార్చన మరియు నృత్య రూపకల్పన " తో వారి శిష్య బృందం అన్నమయ్య సంకీర్తనలను మరియు ఆ కీర్తనలకు నృత్యాభినయాన్ని అందించారు.ఈ కార్యక్రమం లో దాదాపుగా 90 మంది కళాకారులూ పాల్గొన్నారు.టీవీ నటులు పీవీ ప్రదీప్,టీవీ యాంకర్ శ్రీమతి సరస్వతి ప్రదీప్,నృత్య కళాకారిణి ఆశ్రిత వేముగంటి,మ్యూజిక్ డైరెక్టర్ డాక్టర్ జ్యోస్యభట్ల పాల్గొని కళాకారులను అభినందించారు.

# విద్యార్థులకు ఆత్మవిశ్వాసం అవసరం

### – పీబీ సిద్ధార్థలో సాంకేతిక సదస్సు ముగింపు కార్యక్రమంలో వక్తలు



**విజయవాడ :మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో వ్యవహరిస్తూ పరిస్తితులకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలని తద్వారా విజయం తథ్యమని హైదరాబాద్‌లోని స్కంద స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు వేమూరి సాయి కిరణ్ పేర్కొన్నారు. పీబి సిద్ధార్థా కళాశాలలోని కంప్యూటర్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు "సాఫ్ట్‌వేర్ రంగంలో ట్సుగడ సాధించటం ఎలా" అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల సదస్సు శనివారంతో ముగిసింది. సదస్సులో వక్తలుగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, పలు సూచనలు చేశారు. శంకర్ లక్కరాజు, సీనియర్ ప్రోడక్ట్ డైరెక్టర్, బ్లూ యొండెర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యం నూతన సాంకేతకను నేర్చుకోవడం ద్వారా అతి కష్టమైన సమస్యలకు సులువుగా పరిష్కరాలను అందించగలమన్నారు. ఉద్యగ నియామకాల్లో తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. శర్మ కాజా, డెలివరీ డైరెక్టర్, క్లీన్ హర్బోర్స్ ఇండియా, హైదరాబాద్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తమ శక్తి వంచన లేకుండా విద్యని, నూతన సాంకేతికను నేర్చుకోవాలని, పరిశ్రమల్లో అన్ని విభాగాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. అప్పుడు మాత్రమే ఉపాధి సాధ్యమని చెప్పారు. టి.కరుణ, డైరెక్టర్, బెక్ట్రాన్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ మాట్లాడుతూ, ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో గల ఉపాధి అవకాశాలను విపులంగా వివరించారు. వై.సమరస, వ్యవస్థాపకులు, యలవర్తి సాఫ్ట్వేర్ సోలుషన్స్, హైదరాబాద్ మాట్లాడుతూ, సాఫ్ట్‌వేర్ కంపనీలను ఏ విధంగా స్థాపించవచ్చో అందుకు గల సాధ్యాసాధ్యాలను వివరించారు. షైక్ సనావుల్లా, ప్రాజెక్ట్ మేనేజర్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హైదరాబాద్ మాట్లాడుతూ, కంప్యూటర్ రంగంలో మార్పులు త్వరితగతిన జరుగుతున్న నేపథ్యంలో మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నూతన సాంకేతికను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ రాజేష్ సి జంపాల, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టి.ఎస్.రవి కిరణ్, అధ్యాపకులు, పీజీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తాం

### –బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి



**విజయవాడ మే 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: విజయవాడ హనుమాన్ పేట హొటల్ శ్రీ పాద లోబహుజన్ సమాజ్ (బీఎస్పీ) పార్టీ రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి అధ్యక్షత వహించగా రాష్ట్ర కోఆర్డినేటర్ లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రధానకార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంధ్ర ప్రదేశ్ లోని 25 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసిన ఎంపీ అభ్యర్థులు, ఏపీ స్టేట్ లో 166 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసిన ఎంఎల్ఏ అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పార్టీ యొక్క శక్తి ఏమిటో ఆధిపత్య కులాల పార్టీలకు తెలిసేలా చేసామని రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో బహుజన రాజ్యాధికారం సాధించి తీరుతామని పేర్కొన్నారు.

# ఐఎఫ్ఎస్ 74వ ర్యాంక్ హోల్డర్ తుమ్మల కృష్ణచైతన్యకు ఘన సన్మానం





**హనుమాన్ జంక్షన్,మే 25 (వార్తాప్రభ) :** ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని రంగన్నగూడెం చెందిన అఖిలభారత ఫారెస్ట్ సర్వీస్ 74వ ర్యాంకు హోల్డరు తుమ్మల కృష్ణచైతన్య అన్నారు. శనివారం ఉదయం రంగన్నగూడెంలోని కమ్యూనిటీ హాల్ నందు సివిల్స్ పరీక్షలలో 2023లో జరిగిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ విభాగంలో 74వ జాతీయ ర్యాంకు సాధించినందుకు రంగన్నగూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తుమ్మల కృష్ణచైతన్య – లక్ష్మీశ్రీలేఖ దంపతులకు పౌర సన్మానం చేసి అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, ఆర్.ఆర్.డి.ఎస్ కార్యదర్శి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి వచ్చిన కృష్ణచైతన్య కఠోర శ్రమ పట్టుదలతో దేశ వ్యాప్తంగా జరిగిన సివిల్స్ పరీక్షలలో 74వ ర్యాంక్ సాధించి రంగన్నగూడెం గ్రామానికి జాతీయస్థాయిలో గుర్తింపు తేవడం గొప్ప విషయం అన్నారు. ఇప్పటికే రంగన్నగూడెం గ్రామం నుండి 2019లో జరిగిన సివిల్ పరీక్షల్లో గ్రామానికి చెందిన పుసులూరు రవికిరణ్ 694 ర్యాంకు సాధించి ఐసిఎల్ఎస్ సర్వీస్ కి ఎంపికై ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నత స్థానంలో ఉద్యోగం చేస్తున్నారని, వీళ్లిద్దరూ ఇచ్చిన స్ఫూర్తితో గ్రామంలోని డిగ్రీ పూర్తి చేసిన యువకులు సరైన శిక్షణ తీసుకొని సివిల్స్ లో మంచిర్యాంక్ లు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ మాట్లాడుతూ... రంగన్నగూడెం గ్రామంలో మొదటి తరంలోనే విద్యాధికులు ఉండేవారిని గ్రామస్తులు ఇచ్చిన ప్రోత్సాహంతో ప్రస్తుతం మూడవ తరంలోనూ యువకులు దేశస్థాయిలో సివిల్స్ లో మంచి ర్యాంకులు సాధించ డం కృష్ణాజిల్లాకు స్ఫూర్తిదాయకమన్నారు. తనకు జరిగిన పౌర సన్మానం అనంతరం తుమ్మల కృష్ణచైతన్య మాట్లాడుతూ... నేర్చుకోవాలనే కసి మనలో ఉంటే మంచి మనసుతో నేర్పించడానికి అనుభవజ్ఞులు, నిపుణులు, సీనియర్ సివిల్ ర్యాంకర్స్ చాలామంది ఉన్నారని, తన తల్లిదండ్రులు, భార్య ఇచ్చిన ప్రోత్సాహంతోనే నిరాశ చెందకుండా నాలుగో ప్రయత్నంలో ఈ 74వ ర్యాంక్ సాధించానని, లక్ష్యం చేరినప్పుడు మనం పొందే గౌరవం, హోదా తరచూ ఊహించుకుంటే మనకు మనమే స్ఫూర్తి పొందుతామన్నారు. ఈ సమావేశంలో వేద పండితులు ఆశీర్వాదంతో గ్రామపెద్దలు హనుమాన్ జంక్షన్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో భవిష్యత్తులో కృష్ణచైతన్య ఘనవిజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేసి తీసుకువచ్చిన స్వామి వారి చిత్రపటాన్ని శేష వస్త్రాన్ని అందజేసి, అక్షింతలు వేసి కృష్ణచైతన్య దంపతులను ఆశీర్వదించారు. ఈ అభినందన కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మందాడి రవీంద్ర, కొమ్మారెడ్డి రాజేష్, తుమ్మల ఉదయ్, లింగం నవీన్, ఆర్.ఆర్.డి.ఎస్ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ బిజెపి నాయకులు కసుకుర్తి వెంకటశాస్త్రులు, గ్రామ ప్రముఖులు తుమ్మల వెంకటేశ్వరరావు, మొవ్వా వేణుగోపాల్, పసులూరు పూర్ణ వెంకటప్రసాద్, కనకవల్లి శేషగిరిరావు, కసుకుర్తి వేణుబాబు, మాజీ సర్పంచ్ ఆళ్ళ మణికృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత గ్రామంలో శ్రీకృష్ణ దేవాలయంలో తుమ్మల కృష్ణచైతన్య – లక్ష్మీశ్రీలేఖ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం కృష్ణచైతన్య తల్లిదండ్రులు తుమ్మల రాజారావు – సుజాత దంపతులను ఆర్.ఆర్.డి.ఎస్ తరపున దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

# వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం :డాక్టర్ చప్పిడి



**కాకినాడ,మే 25 (వార్తాప్రభ) :** కాకినాడ స్థానిక గాంధీనగర్ అశ్విని హాస్పిటల్ వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ కార్యదర్శి అలై మద్దా వికాష్ అధ్యక్షతన ఉచితంగా మధుమేహ పరీక్షలు, హెచ్.బి.ఏ.1.సి పరీక్ష నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ క్లబ్స్ ఎక్స్టెన్షన్ చైర్మన్ అలై డా.చప్పిడి వెంకటేశ్వరరావు,గౌరవ అతిథిగా రీజియన్ చైర్మన్ అలై దుర్గా సుభద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మధుమేహం ఉన్నవారు ప్రతి మూడు నెలలకు హెచ్.బి.ఏ.1.సి పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రస్తుత కాలంలో వయసుతో సంబంధం లేకుండా ఈ మధుమేహ వ్యాధి రావడం సర్వసాధారణం అయిందని మధుమేహ వ్యాధి నియంత్రణలో ఉండాలంటే వైద్యుని సలహా మేరకు మందులను వాడుతూ క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటూ,సరైన ఆహారం తీసుకుంటూ ఖచ్చితంగా ప్రతిరోజు ఒక గంట వ్యాయామం చేయాలని దాని ద్వారా వ్యాధిని అదుపులో ఉంచుకుంటూ సాధారణ జీవితం గడపవచ్చని అన్నారు. ముఖ్యంగా మహిళలు ఇంటి పని చేయడం ద్వారా వ్యాయామం అవసరం లేదని అనుకోవడం జరుగుతుందని కానీ ఈ పని వల్ల మన శరీరానికి సరైన వ్యాయామం అందదని రోజులో ఉదయం లేదా సాయంత్రం కనీసం ఒక గంట నడవడం,యోగా చేయడం, వ్యాయామం వంటివి చేయడం అవసరమని అన్నారు.ఈ ఉచిత శిబిరం నందు మైక్రో లాబ్స్ డిటిఎఫ్ 3 నుండి మణికంఠ, అమర్ నాథ్ సుమారు వంద మందికి ఉచితంగా ఈ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి అలై కొత్త మెహర్ శ్రీరాములు, అలై వనుం ఉపేంద్రనాథ్, మేము సైతం మీకోసం క్లబ్ అధ్యక్షులు అలై.ఎంవివి గణేష్, అలై సిహెచ్. గణేష్, అలై కట్టా జగన్మోహన్ కిషోర్,కె.పట్టాభిరామారావు, నాగమణి,శ్యామల, శ్రీనివాస్, రేణుక తదితరులు పాల్గొన్నారు

# యుక్త వయసు నుంచే సేవలో తరిస్తున్న పునుకొల్లు తేజ నేటి యువతకు ఆదర్శం - లంక రమేష్





**హనుమాన్ జంక్షన్,మే 25 (వార్తాప్రభ) :** మమతల పందిరి సేవా సమితి తన 98వ సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు హనుమాన్ జంక్షన్ ఓవర్ బ్రిడ్జి కింద గుడారాల్లో నివసిస్తున్న మురికివాడల్లో నివసించే కుటుంబాలకు వంద మందికి పైగా దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు మమతల పందిరి సేవా సమితి సెక్రెటరీ పునుకొల్లు తేజ పుట్టినరోజు వేడుకలను వలస కార్మికుల మధ్య నిరాడంబరంగా జరుపుకున్నారు. 50 మందికి పైగా వారికి భోజన సదు–పాయాన్ని కల్పించారు. అనంతరం వైష్ణవి రామకృష్ణ మాట్లాడుతూ మమతల పందిరి సేవా సమితి ద్వారా పేద ప్రజలకు సేవ చేయడం తనకెంతో అనందంగా ఉందని తెలిపారు. అనంతరం వ్యవస్థాపకులు లంక రమేష్ మాట్లాడుతూ పునుకొల్లు తేజ జన్మదినం సందర్భంగా స్నేహితులతో కలిసి సినిమాలు, షికార్లు తిరగటం వారితో కలిసి సరదగా పార్టీలు కోసం ధనం వృధా చేయకుండా సమాజ సేవకు వినియోగించడం అభినందనీయమని లంక రమేష్ ప్రశంసించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మొక్కవోని దీక్షతో మమతల పందిరి సేవా సమితి సభ్యులు సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయం అన్నారు. సమాజానికి తమ వంతు బాధ్యతగా సాయం చేయాలనే ఉద్దేశంతో నిరుపేదలకు దుస్తులు, చెప్పులు, అహారం, పేద విద్యార్థులకు పుస్తకాలు , పెన్నులు , వేసవి సీజన్ ఉచిత మజ్జిగ, చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సేవా పరమావధిగా భావించి మమతల పందిరి, పోషకులు సహకారంతో 98వ సేవా కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినట్లు మమతల పందరి వ్యవస్థాపకులు లంక రమేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన మమతల పందిరి సేవాసమితి సభ్యులను పోషకులను పందిరి సేవా సమితి అడ్మిన్ టీం సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి రామకృష్ణ, మమతల పందరి ఉపాధ్యాక్షులు వీసం శ్రీనివాస్, అడ్మిన్ టీమ్ దాసరి సునీత , పడమట రామకృష్ణ, పెరుమాళ్ల కుమార్, లంక వర్షిత, జ్ఞాన ప్రసన్నకుమార్ , వింతనాల ప్రసాద్ రాజు గౌరిశెట్టి ఎం.వి.ఆర్ మూర్తి తదితరలు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు

- కార్పొరేషన్ కమిషనర్ ఆదేశం
- పలు ప్రాంతాలలో పర్యటించి సమీక్ష



**కాకినాడ,మే 25 (వార్తాప్రభ) :** పైప్ లైన్ మరమ్మత్తుల కారణంగా నగరంలో మంచి నీటి ఎద్దడి లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు అధికారుల ఆదేశించారు. శనివారం అయన దుమ్ముల పేట,సంజయ్ నగర్, డైరీ ఫారం ప్రాంతాలలో ఎస్ఈ సత్య కుమారి,ఇతర సిబ్బందితో కలిసి పర్యటించారు.ఆయా ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్న నేపథ్యంలో స్వయంగా ప్రజలతో మాట్లాడి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. శశికాంత్ నగర్ ఫిల్టరేషన్ ప్లాంట్ కు వెళ్లే ముడినీటి సరఫరా పైప్ లైన్ లీకేజీలను అరికట్టేందుకు మరమ్మత్తులు చేస్తున్న దృష్ట్యా 1వ డివిజన్ నుంచి 13వ డివిజన్ వరకు ఈనెల 23వ తేదీ నుంచి నీటి సరఫరా నిలుపుదల చేశామన్నారు. అయితే మంచి నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ మంచినీటి ట్యాంకర్ల తో పాటు, ప్రైవేట్ ట్యాంకర్లను కూడా రప్పించి ఆయా ప్రాంతాలలో ప్రజలు ఇబ్బంది పడకుండా నీరు అందిస్తున్నామన్నారు.ఈక్రమంలో శనివారం దాదాపు 14 ట్యాంకర్ల ద్వారా సుమారు 80 కి పైగా ట్రిప్పులు వేసి నీటి సమస్య తీర్చామన్నారు. అయినప్పటికీ ఎక్కడైనా నీరు అందకపోయినా, ఇబ్బందులు ఉన్న తక్షణమే తమ దృష్టికి తీసుకు వస్తే ట్యాంకర్లను పంపించి పరిష్కరిస్తామన్నారు. అత్యవసర మరమత్తుల దృష్ట్యా ఏర్పడ్డ ఈ అవాంతరానికి ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు.నీటి సమస్య ఉంటే మొబైల్ నెంబర్లు 9849906507, 9959799138, 9676770461, 9848471415 నెంబర్లను సంప్రదించవచ్చునని కమిషనర్ సూచించారు.

## రిగ్గింగ్ జరుగుతుంది కాబట్టే పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేశాడు : గోరంట్ల మాధవ్

**విజయవాడ, మే 25 (వార్తాప్రభ) :** ఏపీలో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తుందని, రెండోసారి సీఎంగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టబోతున్నారని వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 162 అసెంబ్లీ, 22 పార్లమెంట్ స్థానాలకు పైగా వైసీపీ గెలవబోతుంది. రెండోసారి లక్షలాది మంది సమక్షంలో వైజాగ్ లో సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని మాధవ్ దీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు మాటలు నమ్మి అనేక మంది పందేలు కాస్తున్నారు. చంద్రబాబు తన సొంత సామాజికవర్గంలో అనేక మందిని తొక్కిపెట్టాడని మాధవ్ విమర్శించారు. నారా లోకేశ్ పై గోరంట్ల మాధవ్ తీవ్ర స్థాయిలో విమర్శలుచేశారు. టీడీపీ ఓడిపోతుంది కాబట్టే ధౌర్జన్యం చేస్తున్నారు. ఈవీఎంలను ధ్వంసం చేస్తున్నారు. వైసీపీ శ్రేణులను భయపెట్టేందుకు టీడీపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నారు. పోలింగ్ బూత్ లో రిగ్గింగ్ జరుగుతుంది కాబట్టే పిన్నెల్లి ఈవీఎం ధ్వంసం చేశాడు. అక్కడ ఖచ్చితంగా రిగ్గింగ్ జరిగింది.. కచ్చితంగా రీ పోలింగ్ జరపాలని మాధవ్ డిమాండ్ చేశారు.

# ప్రతీ కార్యకర్త...నా కుటుంబమే

- కార్యకర్తల కోసం రూ.10 కోట్లు
- కార్యకర్తల సంక్షేమం.. నారాయణ లక్ష్యం..
- కార్యకర్తల కష్టం...త్యాగం వెలకట్టలేనిది
- టీడీపీ బలం కార్యకర్తలే...ప్రతీ కార్యకర్త...వారి కుటుంబం బాగుండాలి
- ఏటా తన కుటుంబ సంపాదనలో కార్యకర్తల సంక్షేమానికి రూ. 10 కోట్లు డిపాజిట్
- తొలి సారిగా నెల్లూరు జిల్లాలో శ్రీకారం చుట్టనున్న డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు,మే 25 (వార్తాప్రభ) :** సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అన్న సిద్ధాంతంతో తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం..బడుగు బలహీన వర్గాల రాజకీయ చైతన్యం కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అన్నీ వేళలా అండగా నిలుస్తోంది కార్యకర్తలే. దేశ రాజకీయ చరిత్రలో అనేక ప్రాంతాయ పార్టీలు ఏర్పడినా అతి తక్కువ సమయంలోనే కాలగర్భంలో కలిసిపోయాయి. కానీ తెలుగుదేశం పార్టీ స్థాపించి 40 వసంతాలు దాటినా ఇప్పటికీ చెక్కు చెదరకుండా అధికారం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అనుక్షణం తెలుగు ప్రజలకు సేవలందించగలుగుతుందంటే దానికి కారణం కార్యకర్తలే. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా తట్టుకొని...ఆస్తుల్ని, ఆప్తుల్ని సైతం పోగొట్టుకొని పార్టీ కోసం కార్యకర్తలు పడుతున్న కష్టం, చేస్తోన్న త్యాగం వెలకట్టలేనిది. కార్యకర్తల కష్టం, శ్రమతోనే నేటికీ పసుపు జెండా రెపరెపలాడుతోంది. పార్టీ కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలు టీడీపీ సొంతం. అలాంటి కార్యకర్తల క్షేమం, సంక్షేమం తెలుగుదేశం పార్టీ బాధ్యత. కన్నతల్లి తన బిడ్డల్ని ఏ విధంగా ఆదరిస్తుందో..తెలుగుదేశం పార్టీ కూడా కార్యకర్తలపై అదే ప్రేమను చూపిస్తోంది.

**టీడీపీకి కార్యకర్తలే పునాధులు..** పార్టీకి కార్యకర్తలు పునాధులు వంటి వారు..ఏ స్వార్థం లేకుండా పార్టీ చేపట్టిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసే త్యాగ ధనులు కార్యకర్తలు. నిజమే పార్టీ జెండాను మోస్తూ..పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకుపోయేది కూడా కార్యకర్తలే. టీడీపీ మొదటి నుంచి పటిష్టమైన కేడర్ ఉంది. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చింది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆలోచనలతో కార్యకర్తలకు భీమా పథకాన్ని తీసుకువచ్చారు. భీమాలో చేరిన ప్రతీ క్రీయాశీలక సభ్యుడు మృతి చెందితే... 2 లక్షలు రూపాయలు, శాశ్వత వైకల్యానికి రూ. 2 లక్షలు, పాక్షికంగా వికలాంగులకు 1 లక్ష, ప్రమాదవశాత్తు గాయాలు ఏర్పడితే రూ. 50వేలు వంతున వ్యక్తిగత భీమారక్షణ కార్యకర్తకు లభిస్తుంది. ఇదే కాకుండా కార్యకర్తల కుటుంబాలు ఇబ్బందుల్లో ఉంటే వారికి ఆర్థిక సాయం చేయడం, వారి పిల్లల చదువులకు దోహద పడడం, ఆడ బిడ్డల వివాహాలే కాకుండా వారి జీవనోపాధికి తోడుగా సహజ మరణాల సందర్భంలో టీడీపీ అండగా నిలుస్తోంది. ఇలా కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎంతో ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో సుమారు 5 లక్షల మందికి పైగానే కార్యకర్తలు భీమా అందిస్తున్నారు.

**కార్యకర్తలకు అండగా నారాయణ కుటుంబం..** నెల్లూరు సిటీ నుంచి టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పోటీ చేశారు. ఈనెల 13వతేదీన పోలింగ్ ముగియడంతో పార్టీ నేతలు, కార్యకర్తలతో పోలింగ్ సరళిపై చర్చించారు. తనతోపాటు రాత్రింబవళ్లు శ్రమించి పార్టీ కేడర్ను ఆదుకోవాలి నిజమే ఎలా...ఆలోచన నుంచి పుట్టిందే టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి. నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు సింధూర, షరణిలతో ఆయన మాట్లాడారు. ఏటా తన కుటుంబ సంపాదనలో పది కోట్ల రూపాయలను కార్యకర్తల సంక్షేమనిధికి డిపాజిట్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ పది కోట్ల రూపాయలు పూర్తిగా కార్యకర్తల సంక్షేమానికే ఖర్చు చేస్తారు. ముందుగా కార్యకర్తలకు గుర్తింపు కార్డులు అందిస్తారు. కార్యకర్తల కుటుంబాల్లో ఏదైన ఆర్థిక ఇబ్బంది ఏర్పడితే... ఆ మేరకు సంక్షేమ నిధి నుంచి వారికి సాయం చేస్తారు. ఇదే కాకుండా కార్యకర్తల పిల్లల చదువులు, పెళ్లిలకు ఆర్థిక సాయం అందించాలని ఆలోచన చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో వెన్నంట నడిచిన వారు, ఈ ఎన్నికల్లో శ్రమించిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. ఇలా ప్రతీ ఏటా కార్యకర్తల సంక్షేమానికి రూ. 10 కోట్లను డాక్టర్ పొంగూరు నారాయణ ఖర్చు పెట్టనున్నారు.

**నారాయణ నిర్ణయం...పార్టీ కేడర్లో సంబరం..** ఒక ఆలోచన ఎందరో కార్యకర్తలకు భరోసాను ఇస్తోంది. గతంలో జరిగిన పార్టీ సమావేశాల్లో...కార్యకర్తలకు సరైన గుర్తింపు లేదన్న మాటలు వినిపించేవి. తమను ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆవేదన కార్యకర్తల నుంచి వ్యక్తమయ్యేది. జిల్లాలో తొలి సారిగా డాక్టర్ పొంగూరు నారాయణ కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధిని తీసుకువస్తున్నారు. దీనిని పటిష్టంగా అమలు చేసి మంచి ఫలితాలు వస్తే పార్టీ పరంగా మరి కొన్ని నియోజకవర్గాల్లో కూడా ఇదే విధానాన్ని ప్రవేశ పెట్టనున్నారు. ఎన్నాళ్లకు ఎన్నాళ్లు పార్టీ కార్యకర్తలకు ఒక భరోసా దొరుకుతుందన్న సంబరం పార్టీ కేడర్లో కనిపిస్తోంది. పునాధులు వంటి కార్యకర్తలను ఆదుకునేందుకు మరి కొంత మంది నేతలు ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

# కేరళలో కుండపోత వాన... 11మంది మృతి

**కేరళ,మే 25 (వార్తాప్రభ) :** కేరళలో కుండపోత వాన కురుస్తోంది. గత రెండు రోజులుగా కేరళలో వానలు ముంచెత్తుతున్నాయి. దీంతో తిరువనంతపురం, కొచ్చి, త్రిస్సూర్, కోజికోడ్, ఎర్నాకులం, పతనంతిట్ట, అలప్పుజా, కొట్టాయం, ఇడుక్కి, పాలక్కాడ్, మలప్పురం, కోజికోడ్, వయనాడ్ సహా పలు ప్రధాన నగరాలు పూర్తిగా జలదిగ్బంధమయ్యాయి.

**7 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ..**రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఏడు జిల్లాలకు శనివారం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తిరువనంతపురం, కొల్లాం, అలప్పుజా, ఎర్నాకులం, కోజికోడ్, కన్నూర్, కాసర్గోడ్ జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు ఇచ్చింది. ఈ జిల్లాల్లో 6 సెంటీమీటర్ల నుంచి 11 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

**11 మరణాలు నమోదు : కేరళ రాష్ట్ర రెవెన్యూ మంత్రి కె.రాజన్..** భారీ వర్షం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 11 మరణాలు నమోదైనట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి కె.రాజన్ తెలిపారు. మే 9 నుంచి 23 వరకూ ఈ మరణాలు నమోదైనట్లు చెప్పారు. 11 మందిలో ఆరుగురు నీటిలో గల్లంతై మరణించగా.. క్వారీ ప్రమాదంలో ఇద్దరు, పిడుగుబాటుకు ఇద్దరు, ఇల్లు కూలి ఒకరు మరణించినట్లు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# కిడ్నీలు చెడిపోకుండా ఉండాలంటే.. ఈ ఫుడ్ తినండి




మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన శరీరంలోని అవయవాలన్నీ ఆరోగ్యంగా ఉండాలి. కిడ్నీలు పనిచేయకపోతే ప్రాణానికి ముప్పు తప్పదు. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచే సూపర్ ఫుడ్స్ ఏవో తెలుసుకుందాం. మన శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైనవి. కిడ్నీలు రక్తాన్ని ఫిల్టర్ చేసి.. అందులోని టాక్సిన్స్ ను బయటకు పంపిస్తాయి. అలా వాటి పనిని సక్రమంగా చేస్తేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. లేదంటే మన శరీరం డస్ట్ బిన్ కంటే దారణంగా మారుతుంది. కిడ్నీలు సరిగ్గా పనిచేస్తేనే.. ఇతర ఆర్గాన్స్ కూడా సరిగ్గా పనిచేస్తాయి. లేదంటే అవి కూడా పని చేయడం మానేస్తే ప్రాణాలకు ముప్పు తప్పదు. అయితే కిడ్నీ సమస్యలను ముందుగానే గుర్తించడం చాలా కష్టం. చాలా సందర్భాల్లో సమస్య తీవ్రంగా మారే వరకు ఎలాంటి లక్షణాలూ కనిపించవు. కిడ్నీ సమస్యల కారణంగా బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, చీలమండలం వాపు, పాదాలు ఉబ్బడం, చేతుల వాపు, అలసట, మూత్రంలో రక్తం, మూత్రవిసర్జనలో ఇబ్బందులు, కండరాలు తిమ్మిరి, చర్మంపై దురద ఇబ్బంది పెడుతుంటాయి. సరైన ఆహారం, జీవనశైలి, అంతర్లీన ఆరోగ్య పరిస్థితులు వంటి వివిధ అంశాలు మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తాయి. అంతేకాదు కొన్ని ఫుడ్స్ ను ఆహారంలో చేర్చుకుంటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి.

**మూత్రపిండాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాలు:** పెయిన్కిల్లర్స్ అధికంగా ఉపయోగించడం, అధిక ఉప్పు వినియోగం, డీహైడ్రేషన్,నిద్రలేమి, ఆల్కహాల్, ధూమపానం, నిశ్చల జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి అనేక కారణాలు మూత్రపిండాల పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. వీటిలో మూత్రపిండాల ఆరోగ్యం, వ్యాధి నివారణపై మనం తీసుకునే ఆహారం తీవ్ర ప్రభావం చూపుతుంది.

**సూపర్ ఫుడ్స్ పాత్ర:** సూపర్ఫుడ్స్ లో ఉండే పోషకాహార ప్రొఫైల్లు, రిచ్ యాంటీ ఆక్సిడెంట్ కంటెంట్తో విభిన్నమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, వాపుతో పోరాడుతాయి. తద్వారా మూత్రపిండాల ఆరోగ్యానికి కాపాడుతుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచే సూపర్ ఫుడ్స్ ఇవే:

**రెడ్ బెల్ పెప్పర్స్:** వీటిలో పొటాషియం తక్కువగా.. విటమిన్లు %ూ, జ, దీ%6 ఎక్కువగా ఉంటాయి. రెడ్ బెల్ పెప్పర్స్ లైకోపీన్తో సహా యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి కొన్ని క్యాన్సర్ల నుంచి కాపాడుతాయి.

**క్యాబేజీ:** ఫైటోకెమికల్స్లో పుష్కలంగా ఉండే క్యాబేజీ వాపును తగ్గిస్తుంది. అంతేకాదు ఇందులో ఉండే విటమిన్లు %ఖ, జ% వంటి ముఖ్యమైన పోషకాలను సరఫరా చేయడం ద్వారా మూత్రపిండాల ఆరోగ్యానికి సహాయపడుతుంది.

**కాలీఫ్లవర్:** విటమిన్ సి, ఫైబర్ సమృద్ధిగా ఉన్న కాలీఫ్లవర్ నిర్విషీకరణకు సహాయపడుతుంది. మూత్రపిండాల ఆరోగ్యానికి కీలకమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రయోజనాలను అందిస్తుంది.

**వెల్లుల్లి :** యాంటీ ఇన్ఫ్లమేటరీ, కొలెస్ట్రాల్-తగ్గించే ప్రభావాలకు ప్రసిద్ధి చెందిన వెల్లుల్లి కిడ్నీ ఆరోగ్యానికి కాపాడుతుంది. యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది.

**ఉల్లిపాయ:** క్వెర్సెటిన్ వంటి ఫ్లేవనాయిడ్స్తో నిండిన ఉల్లిపాయలు గుండె సంబంధ వ్యాధులు, వాపులను నివారించడంలో సహాయపడతాయి. తద్వారా మూత్రపిండాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**యాపిల్స్:** పీచు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న యాపిల్స్ గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. కొలెస్ట్రాల్ను తగ్గించి.. క్యాన్సర్ నుంచి రక్షణ అందిస్తాయి. మూత్రపిండాల పనితీరుకు తోడ్పడతాయి.

**క్రాన్బెర్రీస్:** యాంటీ ఇన్ఫ్లమేటరీ, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్-నివారణ గుణాలతో నిండి ఉన్న క్రాన్బెర్రీస్ కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

**బ్లూబెర్రీస్:** యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా, బ్లూబెర్రీస్ మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వాపును తగ్గించి.. గుండె, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

**రాస్బెర్రీస్:** ఎల్లాజిక్ యాసిడ్, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్న రాస్బ్బెర్రీస్ ఫ్రీ రాడికల్స్తో పోరాడుతాయి. గుండె ఆరోగ్యానికి తోడ్పడటంతోపాటు మూత్రపిండాల పనితీరుకు మేలు చేస్తాయి.

# ఆంధ్రప్రదేశ్ లో తొలిసారిగా వి.ఎ.ఎక్మో చికిత్స..

● మాసివ్ హార్ట్ ఎటాక్ కు గురైన యువ ఇంజినీర్ ను కాపాడిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వైద్య బృందం




**మంగళగిరి,మే 25 (వార్తాప్రభ) :** ఇన్ఫోసిస్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న 35 సంవత్సరములు యువకుడు మంగళగిరిలోని ఒక గుడికి ఉదయం 9 గంటలకు దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ ఛాతి నొప్పిగా,బరువుగా అనిపించి, దానిని గ్యాస్ నొప్పిగా భావించి యాంటాసిడ్ మాత్ర తీసుకున్నాడు. నొప్పి తగ్గకపోగా మరింత పెరగగా మంగళగిరిలోని స్థానిక నర్సింగ్ హోమ్ కు వెళ్లగా వారు ఈసీజీ పరీక్షలు నిర్వహించి హార్ట్ ఎటాక్ వచ్చినట్లుగా నిర్ధారించి, వెంటనే గుండె జబ్బులు వైద్యం అందించే హాస్పిటల్ కి వెళ్ళమని సూచించారు. గుంటూరులో ఉన్న ఫ్యామిలీ ఫిజిషియన్ దగ్గరికి వెళ్ళగా ఆయన కొన్ని పరీక్షలు చేసి తీవ్రమైన గుండెపోటుగా నిర్ధారించి ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ కు రిఫర్ చేయడం జరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు హాస్పిటల్ కి చేరుకున్న రోగిని వెంటనే ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్.రామారావు నేతృత్వంలోని గుండె వైద్య నిపుణుల బృందం పరీక్షలు నిర్వహించి గుండె పంపింగ్ తగ్గిపోవడం,కార్డియోజెనిక్ షాక్, పల్మనరి ఎడిమా వంటి క్లిష్టమైన పరిస్థితిలో ఉన్న రోగికి వెంటనే వెంటిలేటర్ అమర్చి క్యాథ్ ల్యాబ్ కు తరలించి ఇంట్రా అయోటిక్ బెలూన్ పంపు అమర్చి యాంజియోగ్రాం పరీక్ష నిర్వహించగా గుండెకు రక్తాన్ని అందించే ప్రధాన రక్తనాళం 100% రక్తపు గడ్డలతో పూడిపోయి ఉండటం గమనించి ఎమర్జెన్సీ యాంజియోప్లాస్టీ చికిత్స ద్వారా రక్తపు గడ్డలను తొలగించడం జరిగింది. గుండె అతివేగంగా కొట్టుకోవడం,రక్తపోటు తగ్గిపోవడం, మూత్రం కొద్దిగా మాత్రమే రావటం,వెంటిలేటర్ మీద కూడా ఆక్సిజన్ లెవెల్స్ సరిపోకపోవడం,గుండె పనితీరు చాలా బలహీనంగా ఉండటం వంటి లక్షణాలతో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ లోనికి వెళ్లడంతో రోగి యొక్క సహాయకులకు ఇటువంటి పరిస్థితుల్లో ఆఖరి ప్రయత్నంగా "ఎక్మో" అనే లైఫ్ సేవింగ్ మెషీన్ ఉపయుక్తంగా ఉంటుందని వారికి సూచించగా వారి యొక్క అంగీకారంతో రోగికి ఎక్మో మెషీన్ కనెక్ట్ చేయడం జరిగింది. కార్డియోజనిక్ షాక్ నుంచి కోలుకున్న తరువాత ఐదు రోజులకు ఎక్మో మెషీన్ నుంచి బయటకు తీసుకు రావడం జరిగింది. లెఫ్ట్ మెయిన్ 100% మూసుకుపోయి కటాఫ్ అయిన స్థితిలో వచ్చిన రోగికి ఎమర్జెన్సీ యాంజియో ప్లాస్టి చికిత్స,ఇంట్రా అయోటిక్ బెలూన్ పంప్,ఎక్మో మెషీన్ సహాయంతో రోగిని ప్రాణహాని నుంచి కాపాడగలిగామని ఆంధ్రప్రదేశ్ లో ఇటువంటి వైద్య చికిత్స మొదటిసారిగా అస్టర్ రమేష్ హాస్పిటల్స్ లో నిర్వహించామని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్. రామారావు తెలియజేశారు. మాసివ్ హార్ట్ ఎటాక్ వలన గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గడంతో ఈ రోగికి ఊపిరితిత్తులలో నీరు చేరుకుని, మూత్ర పిండాలు పనితీరు మందగించడం వలన ఇదే పరిస్థితి ఇంకో 2 నుంచి 3 గంటలు కొనసాగితే ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళిపోయేవాడని అత్యాధునిక వి.ఎ.ఎక్మో పద్ధతి ద్వారా గుండె మరియు ఊపిరితిత్తుల మీద పూర్తిగా ఒత్తిడి తగ్గించి కృత్రిమంగా ప్రాణ వాయువును ఈ మెషీన్ ద్వారా శరీరానికి అందించడం వలన రోగి త్వరగా కోలుకున్నాడని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్.పి.ఎన్.ఎస్. హరిత తెలియచేసారు.సడెన్ హార్ట్ ఎటాక్ వలన సంభవించే దుష్ఫలితాలను అధిగమించడానికి ఎక్మో తరహా వైద్య విధానం ఎంతో మేలు చేస్తుందని డాక్టర్ హరిత తెలియ చేసారు. 35 సంవత్సరములు యువకుడు అత్యవసర పరిస్థితుల్లో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ కు రాగా అత్యవసరంగా వైద్యం అందించి, అధునాతన వైద్య పరికరాలు అమర్చి ప్రాణాపాయం నుంచి కాపాడిన సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్.రామారావు,క్రిటికల్ కేర్ ఫిజిషియన్ డాక్టర్.శిల్పా చౌదరి, కార్డియో థొరాసిక్ సర్జన్లు డాక్టర్.జయరామ్ పాయ్, డాక్టర్.శివప్రసాద్,ఎక్మో స్పెషలిస్ట్ డాక్టర్.బికాస్ సాహు లతో కూడిన సూపర్ స్పెషాలిటీ వైద్య బృందాన్ని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్.పోతినేని రమేష్ బాబు అభినందించారు నిష్ణాతులైన వైద్య నిపుణులు,అధునాతన వైద్య పరికరాలు,జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్ వంటి అంతర్జాతీయ స్థాయి గుర్తింపుతో అవలంబిస్తున్న అత్యాధునిక వైద్య విధానాల ఫలితమే ఆంధ్రప్రదేశ్ లోనే మొట్టమొదటిసారిగా ఇటువంటి క్లిష్టతరమైన వైద్యాన్ని విజయవంతంగా అందించగలిగామని డాక్టర్.రమేష్ బాబు తెలియజేశారు. ఈ పత్రికా సమావేశంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.మమత రాయపాటి, బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ డాక్టర్.కార్తీక్ చౌదరి పాల్గొన్నారు.

# ఆయనకు మెగాస్టార్ మళ్లీ ఛాన్స్ ఇచ్చాడా..?

**వార్తాప్రభ సినిమా..**



ఇప్పుడు మోహన్ రాజా దర్శకత్వంలో చిరంజీవి సినిమా అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో కొత్త ప్రచారం జరుగుతోంది. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ఠ దర్శకత్వంలో విశ్వంభర సినిమా షూటింగ్ లో పాల్గొంటున్న విషయం తెల్సిందే. వచ్చే ఏడాది సంక్రాంతికి విశ్వంభర సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా ఇప్పటికే అధికారికంగా ప్రకటన వచ్చింది. చిరంజీవి ఫ్యాన్స్ తో పాటు అందరూ కూడా ఈ సినిమా కోసం చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. చిరంజీవి ప్రస్తుతం చేస్తున్న విశ్వంభర షూటింగ్ పూర్తి అయ్యే వరకు మరే సినిమాకు కమిట్ అవ్వక పోవచ్చు అని చాలా మంది అనుకుంటున్నారు. కానీ అసలు విషయం ఏంటి అంటే ఆగస్టులో చిరంజీవి కొత్త సినిమా పట్టాలెక్కబోతుంది. మెగా స్టార్ సన్నిహితులు ఈ విషయాన్ని చెబుతున్నారు. చిరంజీవితో గాడ్ ఫాదర్ సినిమాను రూపొందించిన దర్శకుడు మోహన్ రాజా అందుకు సంబందించిన పనుల్లో బిజీగా ఉన్నాడట. మోహన్ రాజా ఆ మధ్య నాగార్జునతో ఒక సినిమా చేయ-బోతున్నాడు అనే వార్తలు వచ్చాయి. కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కలేదు. ఇప్పుడు మోహన్ రాజా దర్శకత్వంలో చిరంజీవి సినిమా అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో కొత్త ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్న వీరి కాంబో మూవీకి సంబంధించిన షూటింగ్ ను ఇదే ఏడాది ఆగస్టు లో ప్రారంభించే విధంగా ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. మొత్తానికి చిరంజీవి విశ్వంభర సినిమాతో పాటు మరో సినిమాను కూడా 2025 లో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నాడు అంటూ మెగా ఫ్యామిలీ సన్నిహితుల ద్వారా సమాచారం అందుతోంది. ఇది కచ్చితంగా ఆహ్వానించదగ్గ పరిణామం. స్టార్ హీరోలు ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తేనే ఇండస్ట్రీకి మనుగడ.

# భజే వాయు వేగం ట్రైలర్: నాన్న కోసం ఎమోషనల్ యాక్షన్



కార్తికేయ గుమ్మకొండ, ఇశ్వర్యా మెనన్ జంటగా నటించిన 'భజే వాయు వేగం' సినిమా మే 31న విడుదల కానుంది కార్తికేయ గుమ్మకొండ, ఇశ్వర్యా మెనన్ జంటగా నటించిన 'భజే వాయు వేగం' సినిమా మే 31న విడుదల కానుంది. ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ యాక్షన్-ప్యాక్డ్ చిత్రాన్ని యువీ కాన్సెప్ట్స్ నిర్మిస్తుండగా, యువీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. ఇక ఈ సినిమాతో ఎలాగైనా బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకోవాలి అని కార్తికేయ హార్డ్ వర్క్ చేస్తున్నాడు. ప్రమోషన్స్ హడావుడి కూడా మొదలైంది. %=శ%100 అనంతరం మళ్ళీ ఆ రేంజ్ హిట్ చూడలేకపోతున్న కార్తికేయకు ఈ సినిమా హిట్టవ్వడం చాలా ముఖ్యం. ఇక సినిమా ట్రైలర్ ను ఇటీవల విడుదల చేశారు. భారీ డబ్బుతో ఎస్కేప్ అయిన వ్యక్తిని వెతుకుతున్న దృశ్యాలతో ప్రారంభమయ్యే ట్రైలర్ లో ఒక డిఫరెంట్ పాత్రలో కార్తికేయ కనిపిస్తున్నారు. రవి శంకర్ పాత్ర భయపెడుతూ ఉండగా హీరోకు తమ్ముడు పాత్రలో రాహుల్ టైసన్ నటించారు. హీరోయిన్ పాత్రలో ఇశ్వర్యా మెనన్ కూడా ట్రైలర్ లో అక్కడక్కడా మెరిసింది. తండ్రి ఆపరేషన్ కోసం ఎలాగైనా డబ్బు తీసుకు రావాలి అనే ఆలోచనతో హీరో పెద్ద క్రైమ్ కు పాల్పడతాడు అని తెలుస్తోంది. ఇక రౌడీలు అతన్ని వెంటాడడం మరోవైపు పోలీసుల సమస్యలు ఇలా అన్ని రకాల చాలెంజ్ ల మధ్యలో హీరో తండ్రిని ఎలా కాపాడుకున్నాడు అనే పాయింట్ హైలెట్ అవుతోంది. ఇక రాహుల్ టైసన్ పాత్ర చివరలో చెప్పిన డైలాగ్ తో సినిమాలో ఫాదర్ సెంటిమెంట్ బలంగా ఉండబోతున్నట్లు అర్ధమవుతుంది. సినిమా పూర్తిగా వేగవంతంగా సాగుతుందని ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. సమకాలీన ఎడ్జ్ ఉన్న సినిమాల్లో ఉండే అన్ని నూతన అంశాలు ఈ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్లో ఉన్నాయి. ఈ చిత్రానికి నెట్ఫ్లిక్స్ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. తానికెళ్ళ భరణి పాత్ర ఒక ఎమోషనల్ బ్యాక్స్టోరీకి కనెక్ట్ అయ్యి ఉంది. బ్యాక్గ్రౌండ్ స్కోర్ను కపిల్ కుమార్ అందించగా, పాటలను రాధన్ స్వరపరిచారు. ఈ చిత్ర ప్రమోషన్స్ లలో లెజెండరీ చిరంజీవి, సూపర్స్టార్ మహేష్ బాబు ఒక హ్యాండ్ వేయడంతో మరింత బజ్ పెరిగింది. దర్శకుడు ప్రశాంత్ గురువు సుజీత్ (సాహో, రన్ రాజా రన్ ఫేం) కూడా ఒక ఇంటరాక్టివ్ సెషన్ షేర్ చేశారు. %ఖ్రా% మ్యాచ్ సమయంలో కూడా చిత్ర ప్రమోషన్లు జరిగినట్లు సమాచారం. సినిమా విజయంపై పూర్తి విశ్వాసంతో, నిర్మాతలు హీరో సినిమాకు సంబంధించిన కంటెంట్ మీద మంచి హైప్ క్రియేట్ చేయడానికి ఏమాత్రం వెనకాడడం లేదు. ఈ ప్రయత్నాలు సినిమా అంచనాలను అధిగమించి, బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంటుందో లేదో చూడాలి.

# శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ క్రికెట్ శిక్షణ చూశారా?

దివంగత అందాల నటి శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ క్రికెట్ బ్యాట్ పట్టింది. షాట్లు ఎలా ఆడాలో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసింది. ఆ.. ఇందులో ఏముందిలే.. ఏదో సరదాగా ఆడిందనుకుంటున్నారా? తన తాజా చిత్రం మిస్టర్ అండ్ మిసెస్ మహీలో పోషించిన పాత్ర కోసం ఆమె ఎంతగానో క్రికెట్ సాధన చేసింది. గాయాలపాలైనా లెక్కచేయకుండా శిక్షణ తీసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోను ఆమె తాజాగా తన ఇన్ స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేసింది. '150కిపైగా రోజుల శిక్షణ, 30 రోజులకుపైగా షూటింగ్, రెండు గాయాలు, ఒక చిత్రం' అంటూ ఆ వీడియోలో క్యాప్షన్ పెట్టింది. మే 31న థియేటర్లలో మిస్టర్ అండ్ మిసెస్ మహీ విడుదలవుతోందంటూ జాన్వీ తెలిపింది. ఆ వీడియోలో జాన్వీ కపూర్ నెట్స్ లో ముమ్మర ప్రాక్టీస్ చేయడం కనిపించింది. ఈ వీడియోను చూసిన ఆమె బాయ్ ఫ్రెండ్ షికర్ పహారియా సైతం ఇన్ స్టా వేదికగా స్పందించాడు.

# కట్టుబడిపాలెంలో కార్డన్ అండ్ సెర్చ్

● ఇళ్లల్లో సోదాలు నిర్వహించిన పోలీసు లు ● రికార్డులు లేని 4 బైక్ లు స్వాధీనం






**జి.కొండూరు,మే 25 (వార్తాప్రభ) :** మండలం కట్టుబడిపాలెం గ్రామం లో శనివారం ఉదయం మైలవరం సిఐ కిషోర్ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఐ షబ్బీర్ అహ్మద్ పోలీస్ సిబ్బంది తో కలిసి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.గ్రామంలోని ఇళ్ళకు వెళ్లి సోదాలు నిర్వహించి 230 మంది వ్యక్తు లను కలిసి వివరాలు సేకరించారు. అలాగే 86 బైక్లను తనిఖీ చేసి రికార్డు లు లేని 4 బైక్లను స్వాధీనం చేసుకు న్నారు.అనుమానాస్పద వ్యక్తులు గానీ, అనుమానిత వస్తువులు కానీ ఏమీ లభించలేదని ఎస్ఐ షబ్బీర్ అహ్మద్ తెలిపారు.



# రూ. 1.5 కోట్లకు కుచ్చుటోపీ.. నమ్మించి మోసం చేసిన మహిళ








**గుడివాడ,మే 25 (వార్తాప్రభ) :** ఆర్థిక అవసరాలను ఎరగా చూపి వారికి రుణాలు ఇప్పించి అందులో కొంత చేబదులుగా తీసుకొని ఓ మహిళ పరారైన ఘటన గుడివాడలో వెలుగు చూసింది. ఈ ఘటనలో సుమారు రూ.1.5 కోట్ల వరకు మాయలేడి కాజేసినట్లు సమాచారం. బాధితుల వివరాల ప్రకారం.. గుడివాడ మండలం మల్లాయపాలెం గ్రామ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో లీలావతి అనే మహిళ నివాసం ఉంటోంది. ఆమె పలు బ్యాంకుల సిబ్బందితో మాట్లాడి పలువురికి రుణాలు ఇప్పించింది. అలాగే మైక్రో ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతోనూ ఆమెకు మంచి పరిచయాలున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రో ఫైనాన్స్ సంస్థల్లో రుణాల కోసం పలు గ్రూపులను తయారు చేసింది. మంజూరయ్యే రుణంలో కొంత సొమ్ము తనకు ఇస్తే తిరిగి ఇచ్చేస్తానంటూ పలువురికి మాయమాటలు చెప్పి నమ్మబలికింది. అలా మెల్లగా వారి సొమ్ములు కాజేయడం ప్రారంభించింది. సుమారు 60 పైగా గ్రూపులను ప్రారంభించి వాటిలోని సభ్యుల నుంచి రూ.1.5 కోట్ల వరకు తీసుకొని తిరిగి ఇవ్వలేదు. చాలా మందికి చెందిన బంగారు ఆభరణాలు సైతం తాకట్టు పెట్టి విడిపించలేదని వారు వాపోతున్నారు. తమ డబ్బుల గురించి అడిగితే బ్యాంకులకు కడతానని చెప్పిందని, కానీ కట్టలేదన్నారు. దీంతో బ్యాంకు సిబ్బంది తమ ఇళ్లకు వచ్చి గొడవ చేస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 60 మందికి పైగా బాధితులు ఆమెకు డబ్బులు ఇచ్చారు. ఈ వ్యవహారంలో లీలావతి కుమార్తె, కుమారుడు కూడా ఉన్నారు. లీలావతి ఇక్కడి నుంచి వెళ్లి హైదరాబాద్ లోని మియాపూర్లో ఉంటోందని తెలిసి పలువురు అక్కడకు వెళ్లారు. ఆమె ఇంటి వద్ద ఆందోళన చేసినా ఫలితం లేకపోయిందని బాధితులు వాపోతున్నారు. ఒక మైక్రో ఫైనాన్స్ సంస్థ ప్రతినిధికి చెందిన 3 కాసుల చైన్ రూ.65 వేలకు తాకట్టు పెట్టి పరారైందన్నారు. లీలావతి బాధితులు బాపూజీనగర్, లక్ష్మీనగర్ కాలనీ, చౌదరిపేట, ఆర్టీసీ కాలనీ, టిడ్కో కాలనీ, జగనన్న కాలనీ తదితర ప్రాంతాల్లో బాధితులు ఉన్నారు. దీనిపై తాలూకా ఎస్సై ఎన్. లక్ష్మీనరసింహమూర్తి మాట్లాడుతూ బాధితులు రెండు రోజులుగా లీలావతి అనే మహిళ మోసం చేసిందని తిరుగుతున్నారని, పూర్తి ఆధారాలతో రావాలని వారికి సూచించామన్నారు. వారంతా కలిసి వస్తానన్నారని వారు రాగానే కేసు నమోదు చేస్తామన్నారు.

# వేంకటేశ్వర స్వామి అన్నశాలకు వెట్ గ్రైండర్ బహూకరణ

● దాత తాడి జ్ఞానేశ్వరి దేవికి అభినందనలు తెలిపిన పాలకమండలి సభ్యులు..



**గుడివాడ,మే 25 (వార్తాప్రభ) :** స్థానిక జగన్నాధపురంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ అన్నశాలకు భక్తురాలు తాడి జ్ఞానేశ్వరి దేవి మరియు కుటుంబ సభ్యులు ధనలక్ష్మి, అజయ్బాబు, ఏడుకొండలు వెట్గ్రైండర్ను ఆలయ కార్యనిర్వహణాధికారి నటరాజన్ షణ్ముగం, పాలక మండలి అధ్యక్షుడు డొక్కు రాంబాబు మరియు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి సహకరిస్తున్న భక్తులకు, దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాలక మండలి సభ్యులు వంగపండు బ్రహ్మాజీ, దొండపాటి కృష్ణారావు, నాగేంద్ర అంకేం ధనలక్ష్మి, తాడిపర్తి సునిత తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ అప్పల చారి దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి పటాన్ని, వస్త్రాన్ని బహుకరించారు. అదేవిధంగా ఈ నిత్య అన్నదాన పథకానికి గత కొంత కాలంగా కూరగాయలు ఇతర నిత్యవసర సరుకుల్ని అందిస్తున్న దాత బడబళ్ల హరి, శ్రీదేవి దంపతులను వారి కుమారుడు భాస్కరరావు లను పాలకమండలి తరుపున ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# ఆరో దశ పోలింగ్ ప్రశాంతం

(మొదటిపేజీ తరువాయి)




ఓటింగ్ నిదానంగా సాగిందని తొలి గంట లో ఆరోపణలు వచ్చాయి. ఓటింగ్ సజావుగా జరిగేలా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సీఎం కేజీవాల్ కోరారు. ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో ఓటింగ్ నెమ్మదిగా సాగుతుందని ఆమ్ ఆద్మీ పార్టీ నేత అతిషి అన్నారు. చాందినీ చౌక్ లోని ఢిల్లీ గేట్ ప్రాంతం ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతం. ఇక్కడ పోలింగ్ బూత్ వద్ద భారీ క్యూ ఉందని.. గత 2. గంటలుగా ఈవీఎం పనిచేయలేదని ఎన్నికల సంఘం దృష్టి అతిషి తీసుకెళ్లారు. దీంతో ఎన్నికల సాంకేతిక సిబ్బంది రంగ ప్రవేశం చేసి ఈవీఎంలను సజావుగా పని చేసేలా చర్యలు తీసుకున్నారు.

**బెంగాల్ లోని ఈవీఎంలలో బీజేపీ ట్యాగ్లు..** పశ్చిమ బెంగాల్లో ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి ఓట్లను చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఈరోజు బంకురాలోని రఘునాథ్పూర్లో 5 ఈవీఎంలపై బీజేపీ ట్యాగ్ కనిపించిందని ఆ పార్టీ పేర్కొంది. దీనిపై వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్కు సూచించారు.

**ఉత్తరప్రదేశ్ లోనూ ఈవీఎంల సమస్య..** ఉత్తరప్రదేశ్లోని సిట్టింగ్ ఎంపీ, సుల్తాన్పూర్ బీజేపీ అభ్యర్థి మేనకా గాంధీ మాట్లాడుతూ, "23 చోట్ల ఈవీఎంలలో సమస్యలు ఉన్నాయి. 23 చోట్ల చిన్న సమస్యలు ఉన్నాయి. కొంతమంది అధికారులు శిక్షణ పొందలేదు. కొందరు మా ఏజెంట్లకు తెలియదు.

**ఎన్నికల సంఘం ఏం చెప్పింది..** ఆరో దశ లోక్సభ ఎన్నికల్లో వివిధ రాష్ట్రాల నుంచి ఈవీఎం పనిచేయకపోవడం, ట్యాంపరింగ్ జరిగిందన్న వార్తలపై ఎన్నికల సంఘం ప్రతి ఫిర్యాదును పరిశీలిస్తుందని, సరైన విచారణ తర్వాతే తేలిన ఫలితాల ఆధారంగా సమాధానం ఇస్తుందని ఎన్నికల సంఘం తెలిపింది.

**ఓటేసిన ప్రముఖులు..** సార్వత్రిక ఎన్నికల ఆరో విడత పోలింగ్ నేడు ప్ర శాంతంగా ముగిసింది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 58 లోక్ సభ స్థానాలకు నేడు ఓటింగ్ నిర్వ హించారు. ఇక తొలిగంటల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు ఓటు హక్కు, వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

**రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి..** దేశ రాజధాని ఢిల్లీలోని ఓ పోలింగ్ కేంద్రంలో దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తన ఓటు హక్కును. వినియోగించుకున్నారు. ఉపరాష్ట్ర పతి జగ్దీప్ ధన్ ఖడ్, ఆయన సతీమణి సుదేశ్ క్యూలైన్లో నిల్చుని ఓటు వేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తొలి పురుషుడు ఈయనే కావడంతో అధికారులు సర్టిఫికెట్ ఇచ్చారు. ఆ విషయాన్ని ఆయన ఎక్స్ లో పంచుకుంటూ తన సర్టిఫికెట్ చూపించారు.

**ప్రియాంక కుటుంబం..** కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ కుమార్తె మిరియా, కుమారుడు రేహాన్ వాద్రా క్యూలైన్లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కూడా ఢిల్లీలో ఓటేశారు... ఇక మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ తొలిగంటలోనే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు... కుటుంబంతో సహా కేజీవాల్ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన తన ఓటు వేశారు. కేజీవాల్ తన భార్య, కుమార్తె, కుమారుడు, తండ్రితో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ బయటకు వచ్చి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఢిల్లీలో గంభీర్, కపిల్ దేవ్..** తూర్పు ఢిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, కపిల్ దేవ్, బీజేపీ లోక్సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్ , కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ దంపతులు, పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబం, ఢిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ నారాయణ్ సింగ్, హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ, మాజీ సీఈసీ సుశీల్ చంద్ర తదితరులు తొలి గంటల్లో ఓటేశారు. భువనేశ్వర్లో ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# డ్రైన్ పూడిక, గుర్రపు డెక్క తొలగించాలనీ కోరుతూ ఏపీ రైతు సంఘం నాయకుల వినతిపత్రం



**గుడివాడ,మే 25 (వార్తాప్రభ) :** చంద్రయ్య డ్రైన్ పూడిక మరియు గుర్రపు డెక్క తూడు తొలగించాలనీ కోరుతూ శనివారం ఉదయం ఏపీ రైతు సంఘం నాయకులు గుడివాడ డివిజన్ ఈ.ఈ.కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రయ్య డ్రైన్, బేతవోలు, ఎరుకపాడు, సీపూడి మరియు కాశిపూడి తదితర గ్రామాల్లో సుమారు కొన్ని వేల ఎకరాలు ప్రతి సంవత్సరము భారీ వర్షాలు కురిసినప్పుడు నీరు పారుదల సవ్యంగా జరుగక పోవటం వల్ల వేలాది మంది రైతులు మరియు కౌలు రైతులు ప్రతి సం॥రము తొలుత నాట్లు వేసినప్పటి నుండి, పంట చేతికి వచ్చే వరకు పంట ముంపుకు గురియై లక్షలాది రూపాయలు నష్టపోవుచున్నారు. గత రెండు దశాబ్దాల నుండి ఈ చంద్రయ్య డ్రైన్ పూడిక తీయడం జరుగలేదు. కావున ప్రభుత్వం సంబంధిత అధికారులు ఈ సం॥రము సార్వా సీజను ప్రారంభం లోగా పూడిక, తూడు తొలగించి రైతులను, పంట పొలాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శొంఠి ఉమామహేశ్వరరావు, ఎన్. మురళీకృష్ణారెడ్డి మరియు ఏపీ రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి జి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188